Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 171 పేజీలు - 08
బుధవారం, సెప్టెంబర్ 13, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# టికెట్ల కోసం టీ-బీజేపీలో తీవ్ర పోటీ

**- వారంలో 6 వేల అప్లికేషన్లు**

**- దరఖాస్తు చేయని ఎంపీలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. వచ్చే నెలలో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తులను వడపోస్తోంది. కమలం పార్టీ సైతం ఆశావహుల నుంచి అప్లికేషన్లను ఆహ్వానించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఊహించని విధంగా దరఖాస్తులు వచ్చాయ్. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సామాన్య కార్యకర్తలు సైతం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అప్లికేషన్లకు ఎలాంటి రుసుం లేకపోవడంతో అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. వారం రోజుల్లేనే ఏకంగా 6వేల 11 అప్లికేషన్లు వచ్చాయ్. బీజేపీకి అభ్యర్థులే లేరన్న కామెంట్లకు దరఖాస్తులతో నోరు మూయించింది. 6వేలకుపైగా దరఖాస్తులు రావడంతో బీజేపీకి కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. వచ్చిన అప్లికేషన్లను వడపోసేదెలా.? అన్నదే ఇప్పుడు కాషాయ పార్టీకి ఇబ్బందిగా మారింది. 119 నియోజకవర్గాలకు అభ్యర్థులన ఎలా ఎంపియా చేయాలి.? తీవ్రంగా పోటీ నియోజకవర్గాల్లో ఎవరికి సీటు ఇవ్వాలి.? ఒకే సీటుకు ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్న చోట్ల ఏం చేయాలి.? ఒకరికి టికెట్ ఇస్తే మరొకరికి ఎలా నచ్చజెప్పాలన్న దానిపై నేతలు తలమునకలయ్యారు. ఇప్పటి వరకు అప్లికేషన్ పరిశీలకు కమిటీ కూడా ఏర్పాటు చేయలేదు. త్వరలో కమిటీని ఏర్పాటు చేసి నియోజకవర్గానికి రెండు మూడు పేర్లను ఎంపిక చేసి హైకమాండ్ కు పంపాలన్న యోచనలో

6లో

## 306 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు

**- టాప్‌లో బీజేపీ నేతలు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లోక్ సభ, రాజ్యసభలోని 763 మంది సిట్టింగ్ ఎంపీలలో 306 మంది అంటే 40 శాతం మంది ఎంపీలపై హత్యలు, మహిళలపై అత్యాచారం లాంటి నేరారోపణలతో క్రిమినల్ కేసులు ఉన్నాయి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తాజా అధ్యయనం దేశంలోని సిట్టింగ్ పార్లమెంట్ సభ్యుల క్రిమినల్ బ్యాగ్రౌండ్ కు సంబంధించిన వివరాలను బహిర్గతం చేసింది. మంగళవారం విడుదల

6లో

## ఎన్నికల నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు

**- వచ్చేనెల మూడు నుంచి రాష్ట్రంలో ఈసీ పర్యటన**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరికొన్ని నెలల్లో శాసన సభ ఎన్నికలు రాబోతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఎన్నికల నిర్వహణకు వేగంగా సన్నాహాలు సాగుతున్నాయి. ఎన్నికల ప్రణాళికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే రాష్ట్ర అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఈక్రమంలోనే ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చే నెల మూడో తేదీ నుంచి 5వ తేదీ వరకు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

6లో




## మే లోనే తెలంగాణ ఎన్నికలు

**- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**



- తెలంగాణలో ఎన్నికలపై సరికొత్త చర్చ
- ఎన్నికలు మేలో జరుగనున్నాయన్న కేటీఆర్
- పార్లమెంట్ సమావేశాల్లో క్లారిటీ వస్తుందని స్పష్టం

6లో

## చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్ తిరస్కరణ

**- సీఐడీ వాదనతో ఏకీభవించిన ఏసీబీ కోర్టు**

- హౌస్ అరెస్ట్ పిటిషన్ వేసిన చంద్రబాబు నాయుడు
- సెంట్రల్ జైల్లో భద్రతకు ఢోకా లేదని ఏఏజీ వాదనలు
- జైళ్ల శాఖ డీజీ రాసిన లేఖను కోర్టులో ప్రస్తావించిన లాయర్




**ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటూ రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. తనను జ్యూడిషియల్ రిమాండ్ కాకుండా హౌస్ రిమాండ్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పై సోమవారం విచారణ జరిపిన విజయవాడ ఏసీబీ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. చంద్రబాబు విజ్ఞప్తిని ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. సీఐడీ వాదనలతో ఏకీభవిస్తూ తీర్పు వెలువరించింది.**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో అరెస్టయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మరోసారి ఏసీబీ కోర్టులో చుక్కెదురయ్యింది. ఆయన హౌస్ కస్టడీ పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. సీఐడీ వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు. చంద్రబాబు హౌస్ కస్టడీపై ఏసీబీ కోర్టులో సోమవారం ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు ముగియగా తీర్పును రిజర్వులో ఉంచారు. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు తీర్పును వెలువరించిన న్యాయమూర్తి హౌస్ అరెస్ట్ పిటిషన్ కొట్టివేశారు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని, జైల్లో పూర్తి స్థాయి భద్రత కల్పించామని అదనపు ఏజీ న్యాయస్థానానికి తెలియజేశారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పోలీసు భద్రత ఉన్నట్లు ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 24 గంటలూ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వైద్య సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశామని ఏఏజీ వివరించారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో హైసెక్యూరిటీ ఉందని, ఇంటి నుంచి ఆహారానికి కోర్టు అనుమతించిందని తెలియజేశారు. ఓ బ్లాక్‌ను పూర్తిగా చంద్రబాబు కోసం కేటాయించారని, ఆయన అనుమతి లేనిదే ఎవరూ లోపలికి ప్రవేశించలేరన్నారు. ఇంటి కంటే జైలులోనే

6లో

## చంద్రబాబు నిర్మించిన జైల్లోనే ఆయనను కట్టిపారేశారు

**- భద్రతపై సైతం భువనేశ్వరి అనుమానాలు**

- చంద్రబాబుతో ముగిసిన కుటుంబ సభ్యుల ములాఖత్
- మీడియాతో భువనేశ్వరి భావోద్వేగం
- భద్రత గురించే తమకు భయంగా ఉందని ఆందోళన
- నాలో ఒక భాగం అక్కడే వదిలేసినట్లు అనిపిస్తోందన్న భువనేశ్వరి

రాజమండ్రి (ప్రశ్న న్యూస్) స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయి 14రోజుల రిమాండ్‌లో భాగంగా రాజమండ్రి సెంట్రల్‌లో జైలులో ఉన్న ఏపీ మాజీ సీఎం చంద్రబాబును ఆయన కుటుంబ సభ్యులు ములాఖత్ అయ్యారు. నాలుగు గంటల సమయంలో ఆయన భార్య భువనేశ్వరితో పాటు లోకేష్ దంపతులు బాబును కలిశారు. అయితే బాబును కలిసిన

6లో



## కేటీఆర్... పెద్ద పెద్ద మాటలు మాట్లాడొద్దు

- కేటీఆర్‌కి అనుభవం లేదు, ఆ వ్యాఖ్యలతో తెలివే లేదని తేలిపోయింది
- తెలంగాణ మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన కోమటిరెడ్డి
- సోనియాపైనా, కాంగ్రెస్ పైనా నోరు పారేసుకోవద్దని హితవు
- సోనియా గురించి మాట్లాడితే పాపం తగులుతుందని వ్యాఖ్యలు

6లో



## అక్టోబర్ పదో తేదీలోపు ఏపీ అసెంబ్లీ రద్దు

**- జగన్ నిర్ణయాలు ఆ దిశగానే ఉన్నాయా.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ విషయంలో సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు భావిస్తున్నాయి. సీఎం జగన్ ఏ క్షణమైనా ఢిల్లీ వెళ్లే అవకశం ఉంది. ప్రధాని మోదీతో పాటు హెూంమంత్రి అమిత్ షాలతోనూ సమావేశం అవుతారని చెబుతున్నారు. ఆ భేటీలో ముందస్తు ఎన్నికల అంశాన్ని చెప్పి అసెంబ్లీ రద్దు అంశం, తదుపరి ఎన్నికల నిర్వహణ అంశంపై స్పష్టత తీసుకోవాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు.

**డిసెంబర్ పోల్స్‌కే సీఎం జగన్ మొగ్గు.?**

జమిలీ ఎన్నికలు అంటూ

6లో

## కేసీఆర్ కు పొంగులేటి సవాల్



ఖమ్మం (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మళ్లీ అధికారంలోకి రావడానికి అన్ని వ్యూహాలు రచిస్తున్న అధికార పార్టీ బీఆర్ఎస్ కు చెక్ పెట్టాలని కాంగ్రెస్ చూస్తోంది. ఇదే సమయంలో అధికారం దక్కించుకోవడానికి ముందున్న అన్ని వ్యూహాలను సిద్ధం చేస్తోంది. దూకుడుగా ఉన్న కాంగ్రెస్.. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు సవాల్ విసిరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించాలంటూ సవాల్ విసిరారు.రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థులను ఇటీవల భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకుడు కేసీఆర్ ప్రకటించారు. ఆయన

6లో

## కేంద్రపాలిత ప్రాంతంగా ముంబై.?

- ముంబైని కేంద్రపాలిత ప్రాంతం చేయడమే ప్రత్యేక సమావేశాల ఎజెండా
- ఎన్ఎస్ఈ, బీఎస్ఈని గుజరాత్ తరలించే యత్నమన్న కాంగ్రెస్ నేత
- ఈనెల 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు

6లో



## సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్షలు

- కళ్ళు కనబడని వారికి సేవ చేస్తే
  ఆ భగవంతుడికి సేవ చేసినట్టే
  ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్
- కుల,మత,వర్గ,విభేదాలు లేకుండా అందరికీ ట్రస్ట్ సేవలు
- ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మానవసేవే మాధవసేవాన్ని సందేశం మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మారబోయిన బిక్షపతి యాదవ్ అన్నారు. మనకు ఉన్నంతలో ఎదుటివారికి సహాయపడడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.మంగళవారం కొండాపూర్ డివిజన్ ప్రేమనగర్ నగర్ 'బి' బ్లాకులో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది పేదవారు తమ ట్రస్టు ద్వారా లబ్ధి పొంది సంతృప్తి వ్యక్తం చేస్తుంటే మాకెంతో గౌరవంగా ఉందని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.కుల,మత,ప్రాంత విభేదాలు లేకుండా ట్రస్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు.మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు రాధాకృష్ణ యాదవ్, గోపాలకృష్ణ, ఆంజనేయులు సాగర్ ,రాజు,చంద్రశేఖర్ యాదవ్, రహమతుల్లా ,రామ్ రెడ్డి,శంకర్, రంగన్న,నరసయ్య, పద్మ, నర్మదా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను

# ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

- కనీస వేతనల అమలుకు సహకరించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధికి అంగన్వాడీల వినతి.



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,హెల్పర్ల, నిరవధిక సమ్మెను గుర్తించి, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నుండి నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ఆయన నివాసంలో అంగన్వాడీ టీచర్ల తో కలిసి సిపిఐ (ఎం) పార్టీ సెక్రటరీ చల్లా శోభన్,సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ ల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్ల సమస్యలు ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఎవరు ఆందోళనలు చెందవద్దని త్వరలోనే అంగన్వాడీలకు ప్రభుత్వం శుభవార్త తెలియజేస్తుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగమణి, శ్రీలత ,సువర్ణ, జ్యోతి, మనీలా, ఆయాలు అనిత, వరలక్ష్మీ, మౌనిక, శశికళ, రమ, తదితరులు ఉన్నారు.

# మెదక్ పట్టణ బంద్ కరపత్రం విడుదల

**మెదక్ ఆత్మగౌరవానికి, హరీష్ రావు దొర పోకడలకు**
**మధ్య సమరమే బంద్**
**టీపీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ సుప్రభాతరావు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ మెడికల్ కళాశాల మంజూరులో మంత్రి హరీష్ రావు అబద్దపు హామీలకు నిరసనగా ఈ నెల 14 న నిర్వహించే మెదక్ పట్టణ బంద్ కరపత్రాన్ని కాంగ్రెస్ నేతలు మంగళవారం ఆవిష్కరించారు. పీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మెదక్ పట్టణ బంద్ ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు పచ్చి అబద్దాలు చెబుతూ గడిచిన పదేళ్లుగా మెదక్ జిల్లా అభివృద్ధిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ నీళ్లు, నిధులు, కార్యాలయాలను సిద్దిపేటకు తరలించుకుపోయిన దొంగ మంత్రి హరీష్ రావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట దొరల అహంకారానికి, మెదక్ ప్రజల ఆత్మగౌరవానికి జరిగే సమరమే ఈ నెల 14 న నిర్వహించే మెదక్ పట్టణ బంద్ అని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హఫీజ్ మొల్సబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, మెదక్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతాప్ప, వికలాంగుల జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, కొండా సంజీవ్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, శ్రీశైలం, జాకీర్, మాదూర్ నవీన్, బాలరాజ్ గౌడ్, కోటిరాజు, మధుసూదన్, రాజు, మధుతారక్, శాలిపేట రాజు అనిల్, రాజు, మహిపాల్, నవీన్, శ్రీకాంత్ నవీన్, బిక్షపతి, అర్జున్, ప్రభాకర్, గణేష్, అఫ్రోజ్, నవీన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ ఉత్సవ కమిటీ

# నిర్వాహకులతో పోలీసుల సమావేశం



మంథని (ప్రశ్న న్యూస్ ) వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మంథని పోలీసులు సమావేశం నిర్వహించారు. మంథని మండలంలోని అన్ని వినాయక మండపాల ప్రతినిధులతో సిఐ గడిగొప్పుల సతీష్ సమావేశం ఏర్పాటు చేసి ప్రశాంతంగా ఉత్సవాలు జరుపు కోవాలని సూచించారు. గణపతి మండపాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై కిరణ్,వుమెన్ ఎస్సై రాణి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల వేషధారణలో

# మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ తీపి పండుగ ఉత్సవాలు మంగళవారం హవేలీ ఘన్పూర్ మండల పరిధిలోని ఫరీద్ పూర్ తాండ, చౌట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శుక్లాల్ పేట తాండల్లో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ముందుగా తాండాలో గిరిజనులు బోనాలు తీయగా.ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గిరినుల వేషాధారంలో బోనం ఎత్తుకొని ఆలయాల వద్దకు వెళ్లారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, హవేలిగన్పూర్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు సిద్ధమ్మ, చెన్నా గౌడ్, శ్రీహరి, ఎంపీటీసీ రాజు, నాయకులు సతీష్ రావు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్,రమేష్, సిద్ధిరాంరెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

### భారాస లో చేరిన కాంగ్రెస్ నాయకులు

ఫరీద్ పూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సమక్షంలో బి రాస లో చేరారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారస తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు.

# తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

- ఇందిరమ్మ రాజ్యం పునర్నిర్మాణానికి యువత కదలాలి
- మసీద్ బండ వడ్డ బస్సీకి చెందిన
  50 మంది యువకులు కాంగ్రెస్ లో చేరిక



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాష్ట్రంలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని,ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండాయేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ వడ్డ బస్తీ కాలనీలోని 50 మంది యువకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ నయా నిజాం (కేసిఆర్)పరిపాలన తరిమికొట్టి ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్క యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందుకు మనమంతా ఏకతాటిపై,కలిసికట్టుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి మొదలుపెట్టాలని కోరారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానని ఆయన భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేష్,వెంకటేష్, వెంకట్ రాములు,సంజు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి

# బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్ కి చెందిన రామా చారి అనారోగ్యంతో బాధపడుతూ ఓచనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతి కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు బండారి లక్ష్మారెడ్డి చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అద్దంకి యాకాంత్ రావు, మడుపు హరిచారి ,అబ్బో, అక్బర్, హరీష్ ప్రవీణ్ ,రామ్ రెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు వెంకన్న, భాస్కర్ ,కొమురయ్య,ప్రవీణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి

## ఆవుల రాజి రెడ్డి సుడిగాలి పర్యటించి..!!

**ఇటీవలే మరణించిన కుటుంబాలను**
**పరామర్శించి ఆర్థిక సాయం అందజేత**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలంలోని సుడిగాలి ఇటీవలే మరణించిన వరిగుంత , గ్రామానికి చెందిన అందానగరం రాజయ్య, శ్రీరాములు, ముత్యం గారి మంజుల , పండరి, మరియు సీతానగరం తండాలో కరెంట్ షాక్ తో మరణించిన గోవర్ధన్, కొల్చారం మండలం కేంద్రంలో లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మనోధైరం కల్పించిన టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రైతులు అధైర్య పడకుండా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ , కౌడిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు , రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మురళీధర్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ , మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, పి ఎస్ ఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, గోవర్ధన్, రవీందర్ గౌడ్, ఆగం గౌడ్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్రమ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసు రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయ, ఉపాధ్యక్షులు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాకర్, బాలరాజ్, అశోక్, అల్తాఫ్, సోఫీ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు .

### హనుమాన్ దేవాలయానికి 51 వేల రూపాయలు విరాళం

కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తనవంతుగా ఆలయానికి 51 వేల రూపాయలను అందజేసిన టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**: బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంత పూర్ స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ %డ% ఫ్రేషర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులో మీకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సురేశ్ గౌడ్, ప్రిన్సిపల్ విజయ లక్ష్మీ,కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



మంథని (ప్రశ్న న్యూస్)పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో అంగన్వాడీ ఉద్యోగులు గత రెండు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె కు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మద్దత్తు తెలిపారు తమ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం తో పోరాడాలని, కేంద్రం ప్రభుత్వం దృష్టి తన సమస్యను తీసుకోని వెళ్లాలని సునీల్ రెడ్డికి వినతిపత్రం అందించారు అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడి ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే 5 లక్షల రూపాయలతో పాటు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద బీమా కల్పించాలని, అంగన్వాడి కుటుంబాలకు ఆసరా, కల్యాణ లక్ష్మి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలి, మంథని ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు అంగన్వాడి ఉద్యోగుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, కెసిఆర్ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేసి వీరికి తగిన న్యాయం చేయాలి, లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంగన్వాడీల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, రామగిరి మండల ఇంచార్జ్ ఎడ్ల సదశివ్,ఎస్ సీ మోర్చా మండల అధ్యక్షులు బూడిద రాజు, సీనియర్ నాయకులు కోరబోయిన మల్లిక్, ఉదరి కొమురయ్య, కాసిపేట అనిల్, బోసెల్లి శంకర్, కురుమ శేఖర్, తోట మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ జన్మదిన సందర్భంగా..!

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు సందర్భంగా చింతకుంట జల హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అశోక్ గౌడ్ జన్మదిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రవీందర్ రెడ్డి అశోక్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మనసారా దీవించి అభిమానుల మధ్య మరియు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు, తదుపరి రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపించేసి డాక్టర్లను ఆసుపత్రి సిబ్బంది లను శాలువతో సన్మానించిన రెడ్డిపల్లి ఉప్ప సర్పంచ్ అశోక్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ ని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని గ్రామాన్ని మరియు యువకులకు తన వంతు ప్రోత్సహిస్తున్న అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆదర్శ గ్రామాన్ని తీర్చిదిద్దాలని వారు మనసారా దీవించారు, రోడ్డు ప్రమాదాల నివారణ దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని ఉద్దేశంతో రెడ్డిపల్లి గ్రామంలో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ దురపత్రాలను యువకులకు అందజేసిన నర్సాపూర్ ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఈ జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ మండల బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్ నర్సాపూర్ మండల్ అధ్యక్షులు మల్లేష్ రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్ నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్ నర్సింగరావు నర్సాపూర్ మండలం మైనారిటీ



సెల్ అధ్యక్షులు అజ్మత్ నర్సాపూర్ మండల ఉప్ప సర్పంచ్ అధ్యక్షులు అశోక్ గౌడ్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ నర్సాపూర్ మండలం ఒబిసెల్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్ మెదక్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయి శ్రీశైలం యాదవ్ మల్లేష్ యదవ్ క్రిష్ణ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ప్రభుత్వ భూములను కాపాడండి: బీజేపీ

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ సర్వే నెంబర్ 82లో గల ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని నిజాంపేట్ బీజేపీ నాయకులు ఆరోపించారు. నిజాంపేట్‌లోని రాజదాని స్కూల్ సమీపంలో గల సర్వేనెంబర్ 82 ప్రభుత్వ స్థలాలను బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మేడ్చల్ రూరల్ జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షులు రాంచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో కబ్జాల పర్వం కొనసాగుతుందని, సర్వేనెంబర్ 82 లో దాదాపుగా ఐదు ఎకరాల 27 గుంటలు స్థలంలో కొంత భాగం గతంలో పార్క్ కు కేటాయించడం జరిగిందని, సుమారు 700 గజాల స్థలాన్ని కొందరు స్థానిక నాయకులు ఓ ప్రైవేటు వ్యక్తికి విక్రయించారని, అనంతరం సదరు వ్యక్తి నిర్మాణాలు చేపట్టగా రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు ఈ ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలకు పాల్పడుతున్నారని, 82/1 తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కొందరు స్థానిక నేతలు బయట వ్యక్తులకు విక్రయించి కబ్జాలకు పాల్పడుతున్న ఈ తతంగం నిజాంపేట్ రాజధాని స్కూల్ సమీపంలో జరుగుతుందని రాంచంద్రునాయక్ ఆరోపించారు. ప్రభుత్వ స్థలం అని తెలిసి కూడా సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఈ విధంగా కబ్జాలు జరుగుతుంటే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ ఎందుకు పట్టించుకోవడం లేదని, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఎందుకు ఆదేశాలు జారీ చేయడం లేదని రామచంద్రనాయక్ ప్రశ్నించారు. ఈ స్థలంలో ఒక అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ తన భార్య పేరున 59 జీవో క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అట్టి దరఖాస్తులు రెవెన్యూ అధికారులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

వెంటనే అధికారులు స్పందించి పార్కులో గల 700 గజాల ప్రభుత్వ స్థలం, అదే ప్రభుత్వ స్థలంలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి 82/1 పేరుతో ఉన్న డాక్యుమెంట్లను రద్దుచేసి ప్రభుత్వ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి కాపాడాలని రామచంద్రనాయక్ అధికారులను కోరారు. లేనట్లైతే బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాలను ముట్టడిస్తామని రామచంద్రనాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో-కన్వీనర్ డాక్టర్



ఎం.ఎస్ రాజు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ మీడియా సెల్ కో-కన్వీనర్ సుమన్ రావు, సీనియర్ నాయకురాలు దొంతి శిల్పారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రంపం కాశి, ఎన్ఎంసి ఉపాధ్యక్షులు కాసాని నరసింహ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర చౌదరి, 8వ డివిజన్ అధ్యక్షులు జక్కుల రవి యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు అజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవుని సన్మానించిన చేవెళ్ల రైతులు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో నెలకొన్న సమస్యలు పాలద్రోలేలా మార్కెట్ కార్యదర్శి ఎం.వెంకన్న, పాలకమండలి చైర్ పర్సన్ రాగిరి హారిక, సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్,ఈ త్రిమూర్తులు కలిసిబోయిన్పల్లి మార్కెట్ అభివృద్ధి కోసం ఏకమయ్యారు.ఈ నెలనాల్గో తారీఖున సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారోత్సవం ముహూర్తం ఖరారు చేసిన గొప్ప అనుభవశాలి ఏఎంసీ గౌరవ అధ్యక్షులు సోమదేవేందర్ రెడ్డి.ప్రతి యాభై ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ అద్భుతమైన తిథి,వారం ఎన్నో అద్భుతాలు సృష్టిస్తుందని ఘనాపాటిలు పేర్కొన్నారు.ఈ తిథి లో ఏఎంసీ అధ్యక్షుడిగా ప్రమాణోత్సవం చేసిన తలసాని శంకర్ యాదవ్ఏ పని మొదలు పెట్టిన ఆటంకాలు ఉండవు, కేవలం సత్ఫలితాలను అందజేస్తుంది.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు శంకరన్న గత వారం రోజులుగాబోయిన్పల్లి మార్కెట్లో మౌలిక సమస్యలపై ఉక్కు పాదం మోపాలని మార్కెట్లో ఉన్న శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామి సన్నిధిలో కంకనం కట్టుకున్నారు.ఇలా రోజుకో నూతన ఆలోచనలతో ముందుకు దూసుకుపోతున్న శంకర్ యాదవుని మార్కెట్ వర్గాలు అభినందిస్తున్నారు.ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన మార్కెట్ఉన్నత శ్రేణి అధికారి ఎం.వెంకన్న , అలాగే పాలకమండలి చైర్‌పర్సన్ రాగిరి హారిక.ఇరువురి సహాయార్థంతో యార్డులో నెలకొన్న ఇబ్బందులు దశలవారీగా పరిష్కరిస్తున్నారు.ఆయన వయస్సుతో సంబంధం లేకుండా కమిటీ లో సభ్యులను పరుగులు పెట్టిస్తున్నారు అధ్యక్షుడు.తలసాని శంకర్ యాదవ్ సన్నిహితులు అన్న మీరు ఇంతచురుకుగా ఉండడానికి గల కారణం ఏమిటి.ఆయనఇచ్చిన సమాధానం ఏఎంసీ గౌరవ అధ్యక్షులు సోమదేవేందర్ రెడ్డినే నా ఎనర్జీ అంటూ బదులిచ్చిరు.ఏడు పదులతో నృత్యం చేస్తున్న సోమ,ఆరుపదులతో మనం అందరి ఆనందం కోసం ఈ మాత్రం చేయకపోతే ఎలా.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్లో రాబోయే ఇరవై రోజుల్లో రూపురేఖలు మార్చేస్తాం అంటున్నారు ఏఎంసీ అధ్యక్షుడు.మరోవిషయం ఏమిటంటే అందరం కలిసి ఒకే తాటి పై నడుస్తే ఎంత పెద్ద సమస్యైనా ఇట్టే దూరం చేయొచ్చు అంటూ, అలాగే అందరలో నవ్వుల పువ్వులు వికసిస్తాయి.ఈ విషయంలోచైర్ పర్సన్, స్పెషల్ గ్రేడ్ అధికారి సహాయంతో ఎంతటి సమస్య అయినా సులభంగాపరిష్కరించవచ్చు.గడిచిన వారంలో ఏఎంసీ అధ్యక్షుడుతీసుకుంటున్న నిర్ణయాలు రైతుల శ్రేయస్సు కోసమే కాబట్టి,ఆ రైతులే ఈరోజు తలసాని శంకర్ యాదవ్ని కలిసి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేశారు అలాగే అభినందనలు తెలియ జేశారు.

కేశపల్లి,మామిడి పల్లి,రుద్రారం, చెనువెల్లి,గుండాల,దేవురంపల్లి నుంచి 25 మంది రైతులు స్వచ్ఛందంగా బోయిన్పల్లి మార్కెట్ యార్డు కి తరలి వచ్చిగౌరవ అధ్యక్షులు సోమదేవేందర్ రెడ్డి ని, అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ని సన్మానించిన రైతు భూపతి రెడ్డి.ఆయనమాట్లాడుతూ యార్డులోరైతులకు పలు సమస్యలు ఉత్పన్నంఅవుతున్న నేపథ్యంలో వాటివివరాలు అధ్యక్షుడు తలసాని శంకర్యాదవ్ ముందు వివరించారు.శంకరన్న మాట్లాడుతూత్వరలో బోయిన్పల్లి మార్కెట్లోరైతుల సౌకర్యార్థం ఎమర్జెన్సీగా రెండు ఫోన్ నెంబర్లు అందుబాటులో పెడుతాం, అలాగే మరుగు దొడ్లు కూడా కొత్తవి నిర్మిస్తున్నట్లు, అన్నదాతకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా నేనున్నాను అంటూ అత్యవసర సమయంలో యార్డులో ఆసుపత్రి కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మరిముఖ్యమైన విషయం లోకల్ రైతుల పంట విక్రయం తర్వాతే ఇతర రాష్ట్రాల సరుకు అమ్మాలంటురైతు



ప్రతిపాదనను ఆచరణలోతీసుకుంటామని హామీ ఇచ్చారు,తలసాని శంకర్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు జీవితాంతం ఋణ పడి ఉంటాం.మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే బోయిన్పల్లి మార్కెట్లో గుర్తు తెలియని వాహనాలు యార్డులో అనుమతి ఇవ్వరు,భవిష్యత్తులో మార్కెట్కిసంబంధించిన ప్రతి వాహనానికి గుర్తింపు గల పత్రాన్ని అందజేస్తాం అప్పుడే మార్కెట్లో కి అనుమతితద్వారా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడదన్నారు.

ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ పాలకమండలి చైర్ పర్సన్ రాగిరిహారిక, మార్కెట్ కార్యదర్శి ఎం.వెంకన్న, పాలక సభ్యులు మీనభాస్కర్, మేడిశెట్టి గిరిధర్ ,ఏఎంసీ జనరల్ సెక్రటరీ ఆర్విసి చంద్ర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు బాలమల్లు, గటాటి భద్రప్ప, మిర్యాలశీను, జాయింట్ సెక్రటర్లీ బిక్షపతి , పివిస్కే సతీష్ ,ట్రెజరీ కృష్ణ (పికె), ఆర్గనైజర్ అంజి, దేవేందర్, రాజు, కమిటీ సభ్యులు ఐలేష్, కే.సత్యనారాయణ, కే.సి.శేఖర్ రెడ్డి, సి.హెచ్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కేసులో ప్రముఖ టిఫిన్ సెంటర్ ఓనర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)టిఫిన్ సెంటర్ ఓనర్ ఒకరు డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడడం కలకలం రేపుతోంది. సాఫ్ట్ వేర్ కంపెనీల మధ్యలో ఉన్న బాగా ప్రాచుర్యం కలిగిన టిఫిన్ సెంటర్ యజమాని ఇలా డ్రగ్స్ కేసులో దొరికిపోవడం వారి వినియోగదారులను సైతం విస్మయానికి గురి చేస్తోంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతంలో డీఎల్ఎఫ్ స్ట్రీట్‌లో వరలక్ష్మీ టిఫిన్స్ అనే హెూటల్ ను ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. సోమవారం (సెప్టెంబరు 11) ఓ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడ్డ ముగ్గురిలో ఒకరు. ఈ గ్రూపులో అనురాధ అనే ఓ యువతి కూడా ఉన్నారు. డీఎల్ఎఫ్ వీధిలోని ఫుడ్ లేన్‌లోని ఈ హెూటల్ గురించి భోజన ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కూడా హెూటల్ వద్ద విపరీతమైన రద్దీ ఉంటుంది. హెూటల్ ప్రారంభించిన తక్కువ కాలంలోనే.. ఎంతో ప్రాచుర్యం సంపాదించుకుంది. తాజా డ్రగ్స్ కేసులో వరలక్ష్మి టిఫిన్స్ యజమానితో పాటు.. మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి 14 లక్షల విలువైన డ్రగ్స్‌తో పాటు, రూ.97,500 రూపాయల నగదు, ఐదు మొబైల్ ఫోన్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ డ్రగ్స్ కేసుకు సంబంధించి రాజేంద్రనగర్ డీసీపీ కీలక వివరాలు వెల్లడించారు. డీసీపీ జగదీశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ చెలామణికి సంబంధించి సమాచారం రావడంతో డ్రగ్స్ పట్టుకున్నామని అన్నారు. డ్రగ్స్ కేసులో అనురాధ అనే యువతి కీలకంగా ఉందని, ఈమెకు గతంలోనే వివాహం జరిగిందని తెలిపారు. అయితే, భర్త నుంచి విడాకులు





తీసుకుని విడిగా ఉంటోందని అన్నారు. ఆమె తరచూ గోవాకు వెళ్తూ ఉండడం.. గోవాలో నైజీరియాకు చెందిన జేమ్స్‌తో పరిచయం ఏర్పరచుకుందని అన్నారు. గోవాలో జేమ్స్ వద్ద డ్రగ్స్ కొనుక్కొని రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు తీసుకువచ్చిందని అన్నారు.ప్రధాన నిందితురాలు డ్రగ్ పెడ్లర్ అనురాధ డబ్బు సంపాదన కోసం డ్రగ్స్ అక్రమ రవాణాను ఉపాధిగా మార్చుకుంది. గత కొన్నాళ్లుగా ఆమె గోవా నుంచి అక్రమంగా నగరానికి డ్రగ్స్ రవాణా చేస్తుంది. ఈ క్రమంలో అనురాధకి వరలక్ష్మి టిఫిన్స్ ఓనర్ ప్రభాకర్ రెడ్డి, పల్లెటూరి పుల్లట్లు ఓనర్ వెంకట్ తో పరిచయం ఏర్పడింది. వారి ద్వారా స్థానికంగా డ్రగ్స్ అమ్మకాలు ప్రారంభించింది. కొకైన్, ఎండీఎంఏ, ఎకాస్టసి పిల్స్‌ను అక్రమంగా అమ్మడం ప్రారంభించారు. వీరంతా మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో కలుసుకుని, డ్రగ్స్ సరఫరాకు సంబంధించిన డీల్ చేసుకుంటుండగా పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు.



డ్రగ్స్ అమ్మకంలో వరలక్ష్మి టిఫిన్స్ అధినేత ప్రభాకర్ రెడ్డి ఈమెకు సహకరించినట్లుగా పోలీసులు చెప్పారు. ప్రభాకర్ రెడ్డి డ్రగ్ కన్స్యూమర్‌గా ఉంటూ పెడ్లర్‌గా మారాడని చెప్పారు.

### గుంటూరు వ్యక్తి కూడా

ఏపీలోని గుంటూరుకు చెందిన శివ అనే వ్యక్తి కూడా అనూరాధకు డ్రగ్ అమ్మకంలో సహకరించారని వెల్లడించారు. శివ కూడా కన్స్యూమర్‌గా ఉంటూ పెడ్లర్‌గా మారి అనురాధకు సహకరించినట్లు వెల్లడించారు. ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్నామని, వారి మూడు వాహనాలు సీజ్ చేసినట్లుగా చెప్పారు. వారి ఫోన్లు కూడా సీజ్ చేశామని వెల్లడించారు. అందులో వారి కస్టమర్లకు సంబంధించి వివరాలను కూడా ఆరా తీస్తున్నామని చెప్పారు. వీరిని రిమాండ్ చేసి మళ్లీ కస్టడీలోకి తీసుకుంటామని, వారి నెట్ వర్క్‌పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని వివరించారు.

# పీ. ఓ. పి విగ్రహాలపై యూత్ కాంగ్రెస్ అవగాహన ర్యాలీ



మంథని (ప్రశ్న న్యూస్ ) వినాయక చవితి సందర్భంగా మనం పూజించే వినాయక విగ్రహాలను పీ. ఓ. పి విగ్రహాలు కాకుండా పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా మట్టి విగ్రహాలు పూజించాలని కోరుతూ మంథని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక మంథని జూనియర్ కాలేజ్ నుండి విద్యార్థులతో ర్యాలీగా వస్తూ మంథని అంబేద్కర్ ప్రధాన చౌరస్తా లో పి ఓ పి విగ్రహాల పై అవగాహన కల్పించారు పీ. ఓ. పి విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతుందని . కావున ప్రజలందరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కోరారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంట్లో పూజించుకునే చిన్న మట్టి విగ్రహాలను వినాయక చవితి సందర్భంగా పంపిణి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జి బండ కిషోర్ రెడ్డి, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ జీ,మున్సిపల్ కౌన్సిలర్ పేంద్రు రమ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, కాంగ్రెస్ మండల మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ అలీమ్,పట్టణ అధ్యక్షుడు ఎజాస్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ దోరగార్ల శ్రీనివాస్,, నియోజకవర్గ ఇన్చార్జి ఎండి. ఖాజా మొయినుద్దీన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్,కెక్కర్ల సందీప్ గౌడ్,తేజ పటేల్,కొండ మహేందర్ ,నితీష్, మోహన్, కాంగ్రెస్ నాయకులు కొతారి బాపు. పర్వతాలు యాదవ్, బండారి ప్రసాద్ మాజీ సర్పంచ్ మంథని కర్ణ కృష్ణ, షంషీర్ అలీ, నరెడ్ల కిరణ్, అడ్లురి సమ్మయ్య, మస్కుల రాజిరెడ్డి, అహెసన్, అక్కపాక సదయ్య , జనగామ సడవలి. ఆరెళ్ళి కిరణ్ పంచిక దేవేందర్, గుంజ సతీష్. పోగుల సాగర్. మంథని సమ్మయ్య. విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలి



జగిత్యాల (ప్రశ్న న్యూస్) సారంగాపూర్ మండల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య మహిళా పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది మహిళలకు ఆరోగ్య మహిళ పథకం పై అవగాహన కల్పించాలని కోరారు. ఆరోగ్య మహిళ పథకంలో భాగంగా 8 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఆరోగ్య మహిళ కేంద్రాల్లో మహిళ సిబ్బంది మహిళలకు ఆరోగ్య పరీక్ష చేస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట వేశారని, మహిళల భద్రత కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా షీ టీమ్స్ ఏర్పాటు చేశారని అన్నారు.కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్ ,అమ్మ ఒడి, డబల్ బెడ్ రూమ్, రేషన్ కార్డు ల్లో ,గృహ లక్ష్మి పథకంలో మహిళల కు ప్రాధాన్యం ఇస్తూ అనేక పథకాల్లో మహిళా ప్రాధాన్య పథకాలు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ ఎంఓ శ్రీదర్, డిప్యూటీ డిహెచ్ఎంఓ జైపాల్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ లు,నాయకులు ,మహిళలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత నాడు- నేడు పనులు వేగవంతం చేయండి

**-మండల విద్యాశాఖ అధికారిణి శైలజా**

ఓజిలి (ప్రశ్న న్యూస్) రెండో విడత నాడు -నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారిణి .శైలజా ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ శైలజా, ఎంఈఓ 2. చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించి త్వరితగతిన నాడు- నేడు కింద అభివృద్ధి చేస్తున్న స్కూళ్లను పూర్తి చేయాలని తెలియజేశారు. సందర్భంగా ఎంఈఓ శైలజా మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్మాణపు పనులు, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్ల పనులు, వంట గదుల మరమ్మతులు పనులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా "పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పనుల నాణ్యతలో రాజీపడరాదని ఎంఈఓ శైలజ స్పష్టం చేశారు. నాడు నేడు లో పనులను పూర్తి చేయాలని ఆమె అదేశించారు. పనులు చక్కగా ఉండాలని, పాఠశాల ఆహ్లాదకర వాతావరణంలోకి మారాలని తద్వారా విద్యార్థులు ఆకర్షితులు కావాలని ఆమె పేర్కొన్నారు. పనులు వేగవంతంగా పూర్తి కావడానికి ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో ఎంఈఓ లు శైలజా ,చంద్రయ్య, ఏఈ.చరణ్ సింగ్, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బోనము ఎత్తుకున్న జెడ్పీ చైర్మన్ పట్ట మధుకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజక వర్గం కమాన్ పూర్ మండలం శాలపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా నెత్తిన బోనమెత్తుకుని ప్రదర్శనగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని, అమ్మవారి ఆశీస్సులతో మంథని ప్రాంత ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకున్నట్లు తెలిపారు ఆయన వెంట పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత భవనాలకు కొత్తగా అనుమతులా.?

**- కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి అక్రమాలదే రాజ్యం**

**- లంచాలు ఇస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏదైనా చేస్తారా.?**

**- కార్పొరేటర్ కనుసైగాలోనే ఈ నిర్మాణాలా.?**

**- వార్డ్ కార్యాలయం వెనుకనే అక్రమ నిర్మాణాలు ఇదేనా అధికారుల తీరు**

**- కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిగేనా.?**





**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం లోని కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ వార్డ్ ఆఫీస్ వెనక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం వాళ్ల అవినీతికి నిదర్శనమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణమని గతంలో(2021) గుర్తించి కూల్చివేతలు చేశారని పాత భవనానికి స్టీల్ ప్లస్ టు 2023 లో అనుమతులు ఇచ్చారని కూల్చివేసిన భవనాలకు నిర్మించిన తర్వాత కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇస్తారా.? అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి ఇలా నిర్మాణం చేసిన తర్వాత కూడా అనుమతులు ఇవ్వడం ఏమిటని ఇలా జిహెచ్ఎంసి నియమనిబంధనలో నిర్మాణాల తర్వాత అనుమతులు ఇచ్చే సౌలభ్యం ఉందా తెరపాలంటూ ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు. అధికారులకు లంచాలు ఇచ్చాను అన్న ధైర్యంతో ఇప్పుడు భవన యజమాని స్టీల్ట్ లో రెండు షెటర్లు అదనంగా అక్రమంగా అంతస్తు వేశారని వార్డు ఆఫీసు వెనక ఇంత అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కి, టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### విజిలెన్స్ విచారణ జరిపించండి..

కాప్రా సర్కిల్ పరిధిలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని భవనాలు నిర్మాణం తర్వాత అనుమతులు ఇస్తున్నారని లంచాలు ఇస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంతటి అవినీతి అక్రమాలకైనా పాల్పడుతున్నారని స్థానికులు దీనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో అనుమతులు లేవని కూల్చివేసిన అధికారులు ఇప్పుడు అనుమతులు ఇవ్వడంతో పాటు అక్రమ అంతస్తు కమర్షియల్ షెటర్లు నిర్మాణం చేయించడం వెనుక స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హస్తం ఉందని దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపించి కార్పొరేటర్ పై అనర్హత వేటు వేయాలని ప్రతిపక్ష నాయకులు కోరుతున్నారు. దీనిపై జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్



**జగిత్యాల :** గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ అన్నారు..మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోగర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం జిల్లా సలహా సంఘ సమావేశం నిర్వహించారు.. భారత ప్రభుత్వం గర్భస్థ పిండ లింగనిర్ధారణను నిషేదించిందని, లింగ నిర్ధారణ నేరం అని, ఎవరైనా లింగానిర్ధారన చేసినా అందుకు ప్రోత్సహించిన వారిపై చట్టరిత్య కఠిన చర్యలు జరిమానా విదించడం జైలు శిక్ష ఆ కేంద్రం గుర్తింపు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ సమావేశంలో జిల్లా ఉప- వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లలో మొత్తం 67 స్కానింగ్ సెంటర్స్ ఉన్నాయని, అందులో 11 డయాగ్నొస్టిక్ సెంటర్స్, 40 స్త్రీ వైద్యనిపులకు సంబంధిచినవి కాగా మిగతా 16 వివిధ నైపుణ్య వైద్యులకు సంబంధిచినవిగా తెలిపారు..జిల్లాలో ఆడ మగ పిల్లల జనన నిష్పత్తి గత సంవత్సరం వెయ్యి మంది మగ శిశువులకు 962 వుండగా ఈ సంవత్సరం మొదటి ఆరు మాసాలలో 974 వున్నట్లు తెలిపారు.. లింగానిర్ధారణకు అవకాశం ఉన్న అన్ని సెంటర్ల పై నిరంతరం నిఘా వుంచడంతో పాటు క్రమానుగత తనిఖీలు, ఆకస్మిక తనిఖీలు, తక్కువ లింగ నిష్పత్తి ఉన్న ప్రసూతి ఆసుపతిల్లో తనిఖీల అనుమానిత సెంటర్లలో ప్రత్యక్షంగా బెనిఫిశారీస్ తో క్రాస్ వెరిఫికేషన్ చేయడం, లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, మండలాలు, గ్రామాలలో క్షేత్ర స్థాయి పర్యటన, సిబ్బందికి ప్రజా ప్రతినిదులకు అంగన్వాడి, ఆశ కార్యకర్తలు,గర్భిణీలు వారి కుటుంబ సభ్యులకు, వివిధ స్వచంద సంస్థల సభ్యులకు ఆడపిల్లల ప్రాముఖ్యత గూర్చి వివరిస్తూ వారిని చైతన్య పరుస్తూ బాగస్వామ్యులను చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఎవరైనా గర్భస్థ లింగనిర్ధారణ చేసినా, అందుకు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి రిజిస్ట్రేసన్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు..ఆనంతరంజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ప్రతీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ యాజమాన్యం వారి సెంటర్ ను ఆసుపత్రి సంస్థాపన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ప్రతీ అల్ట్రా సౌండ్ మిషన్ రిజిస్టర్ చేయించాలి.. వాటిని వాడే రెడియాలోజిస్ట్ ప్రత్యేక నిపుణులు వారి పేరు నమోదు చేసుకోవాలి. స్కానింగ్ సెంటర్లో పేషెంట్ వేచి ఉండే స్థలం, స్కానింగ్ చేయు ప్రదేశంలో లింగ నిర్ధారణ నేరం... ఇచ్చట లింగనిర్ధారణ చేయబడదు...లింగనిర్ధారణ చేసిన వైద్యుడు రోగి, వారి బందువులు అందరు శిక్షార్హులు తెలుగు, ఇంగ్లీష్ బాషల్లో బోర్డులు పెట్టాలని తెలిపారు.

ప్రతీ స్కానింగ్ సెంటర్ యజమాని కనీసం 90 రోజుల ముందుగా రేనివల్ కొరకు,స్పెషలిస్ట్ వైద్యుడు , మెషిన్ స్థలం మెదలగు వానిలో ఏమైనా మార్పులు ఉన్నచో కనీసం 30 రోజుల ముందు సంబందిత పత్రాలు సమర్పిస్తూ అప్లై చేసుకోవాలని తెలిపారు.. గర్భణీలను స్కాన్ చేసే సమయంలో వైద్యుడు అతని పేరు బాడ్జ్ తప్పకుండా ధరించాలి.. పేషెంట్ ను సంబందిత వైద్యుని రెఫరల్ స్లిప్ తప్పక అడుగాలి, గర్భిణి వివరాలు ఓపి రిజిస్టర్ లో తప్పక నమోదు చేయాలి, సంబందిత ఫార్మాట్లో పేషెంట్ డిక్లారేసన్ పూర్తి చిరునామా ఫోన్ నంబర్ తప్పకుండా నమోదు చేస్తూ ఆ ఫారం లను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, నిబంధనలు, ఉల్లఘంచిన సెంటర్ లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు... ఈసమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సమియుద్దిన్ ,డాక్టర్ ఎ. శ్రీనివాస్ ,డాక్టర్ జైపాల్ రెడ్డి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ వోద్నాల రజిత, రెడియాలోజిస్ట్ డాక్టర్ సురెంధర్ ,ఇంఛార్జీ డెమో తులసి రమణ, ఆరోగ్య విద్య బోధకులు కె. భూమేశ్వర్ పాల్గొన్నారు..

## టీడీపీ నేతల అరెస్టులు

**నెల్లూరు** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులను పోలీసులు హౌస్ హౌస్ అరెస్టులు చేపారు. కొంతమంది నాయకులను పోలీస్ స్టేషన్కు తరలించారు. నెల్లూరు-ముంబై జాతీయ రహదారి పై టీడీపినేతల రాస్తారోకో చేస్తూ చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా రహదారిపై బైఠాయించారు.

అందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ నేపధ్యంలో జిల్లా లో ఆర్టీసీ బస్సులు. నిలిచిపోయాయి. ఆర్టీసీ అధికారుల ఆదేశాలతో బస్యసులు నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. వున్న ఫలంగా బస్సులు ఆపడంతో ఆగ్రహం వ్యక్తం చేసారు.

## మాజీ మంత్రి పరిటాల సునీత అరెస్ట్

**అనంతపురం** మాజీ మంత్రి పరిటాల సునీతను పోలీసులు అరెస్టు చేసారు. ఆమెను ధర్మవరం 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆమె ఎన్ఎస్ గేట్ వద్ద అందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులను టీడీపీ నేతలు . ప్రతిఘటించారర. పరిటాల సునీతను తరలిస్తున్న వాహనానికి అడ్డుగా నిలిచారు.

## చంద్రబాబు అరెస్టును ఖండించిన పవన్ కళ్యాణ్

**అమరావతి** మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్టును జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఖండించారు. ప్రాధమిక ఆధారాలు చూపకుండా అర్ధరాత్రి అరెస్టు చేసే విధానానాన్ని వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తుంది. గతంలో ఏ తప్పూ చేయని జనసేన నాయకుల పై హత్యాయత్నం కేసు పెట్టి అన్యాయంగా అరెస్టు చేశారని అయన అన్నారు. చంద్రబాబు అరెస్టు చేసిన తీరు ను సంపూర్ణంగా జనసేన ఖండిస్తుంది. పాలనా పరంగా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి పట్ల అనుసరిస్తున్న వైఖరి కరెక్టు కాదని అన్నారు. చిత్తూరులో కూడా ఇదే విధంగా చంద్రబాబు పట్ల ప్రభుత్వం వ్యవహరించింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయాల్సింది పోలీసులే కదా, మీ పార్టీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. నేడు ఈ పరిస్థితి ఏర్పడటానికి ప్రధాన కారణంగా వైసీపీ ప్రభుత్వం కాదా. ఒక నాయకుడు అరెస్టు అయితే.. అభిమానులు, కార్యకర్తలు రోడ్లపైకి రావడం సహజం. మీ నాయకులు అక్రమాలు చేయవచ్చు, దోపిడీలు చేయవచ్చు.. అయినా విదేశాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. వారి నాయకులను అరెస్టు చేసే.. ఇంట్లో నుంచి బయటకు రానీయకూడదంటే ఎలా అని అయన నిలదీసారు.

## అంబేద్కర్ భవనం అభివృద్ధి నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడుగా మురళి**



**బద్వేలు** బద్వేల్ పట్టణంలో ఉన్న అంబేద్కర్ భవన ప్రాంగణం ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని భవనం అభివృద్ధి చెందడం దళిత ప్రజా సంఘాలకు దళిత ప్రజానీకానికి ఎంతో అవసరమని అందుకు ఒక కమిటీ ఉండాలని మంగళవారం బద్వేలు ఆర్టీసీ ఎంప్లాయిస్ ఆఫీస్ కార్యాలయం నందు దళిత ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశం ఏపీ దళిత చైతన్యపురం రాష్ట్ర అధ్యక్షులు సోద్దల పెంచలయ్య అధ్యక్షత సమావేశం నిర్వహించడమైనది ఈ సమావేశము నందు కమిటీ అధ్యక్షులుగా కూకట్పల్లి మురళి ఉపాధ్యక్షులుగా చాట్ల సామేలు ప్రధాన కార్యదర్శిగా నుస్మి గౌస్ పీర్ ట్రెజరర్ గా నాగిపోగు విజయమ్మ ఎన్నుకోవడం అయినది కమిటీ సభ్యులుగా వంకెల సుబ్బరాయుడు కొత్త పి పెంచలయ్య ఎలక చర్ల చిన్నయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింలు దళిత వేదిక జిల్లా కన్వీనర్ ఓబన్నను ఎన్నుకోవడం అయినది అడ్వైజర్ కమిటీ సభ్యులు ప్రసాదు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ జంపారపు భాస్కర్ డిపిఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నయ్య ను ఎన్నుకోవడం అయినది ఈ సమావేశానికి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు కొండూరు లక్ష్మీనారాయణ దళిత నాయకులు రాంబాబు బాలయ్య సంఘమిత్ర కోఆర్డినేటర్ అభిలాష్ పాల్గొన్నారు

## రామాయంపేటలో నూతన కార్యాలయాలను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్** రామాయంపేటను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసిన సందర్భంలో రామాయంపేట మండల కేంద్రంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం యొక్క నూతన ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయలను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కై కె.వెంకటేష్ దరఖాస్తు



**హైదరాబాద్ :** రాబోయే శాసనసభ ఎన్నికల్లో చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు టిక్కెట్టును కేటాయించాలని కోరుతూ చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.వెంకటేష్ శుక్రవారం గాంధీభవన్ లో దరఖాస్తును సమర్పించారు. అంతకు ముందు చారిత్రాత్మక లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాంధీభవన్ కు వెళ్లి తన దరఖాస్తును టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ కు కార్యాలయంలో అల్లం భాస్కర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి పార్టీకి విధేయునిగా అంకితభావంతో కట్టుబడిగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. 2014 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో పార్టీ తనకు చార్మినార్ నుండి పోటీ చేసే అవకాశం కల్పించిందని అనంతరం గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పార్టీ ఆదేశాల అనుగుణంగా ప్రజల పక్షాన అనేక సార్లు నిరస,ధర్నా,రాస్తారోకోలు, పోరాటాలు చేపట్టి అరెస్టులు అయిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. బీసీ మేరు సామాజిక వర్గానికి చెందిన తనకు నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజల ఆశీస్సులు ఉన్నాయని ఈ సారి టికెట్ తనకు కేటాయిస్తే గెలుపు తనదేనని అన్నారు.

## శ్రీ సుధా విద్యా సంస్థల ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం




**డోన్** డోన్ లో గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం ను శ్రీ సుధ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, స్థానిక డోన్ శ్రీ సుధా ఇ విద్యాలయం లో మంగళవారం ఉదయం గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం ను పాఠశాల డైరెక్టర్ సుధాకర్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది,యల్ కే జీ, యూ కే జీ విద్యార్థుల వాళ్ళ నానమ్మ, అమ్మమ్మ ల పిలిపించి పాఠశాల డైరెక్టర్ సుధాకర్ గుప్తా కేక్ కట్ చేసి వాళ్లకుసన్మానం చేశారు, అనంతరం ప్రిన్సిపాల్ ఫర్జనా మేడం మాట్లాడుతూ మీ మనవల్లను, మనవారాళ్లను పట్ల పలు జాగ్రత్త లు పాటించాలి, వారిని చెరచేసి వారికీ మంచి మాటలు చెప్పి, భగవత్ గీత, ఖురాన్, బైబిల్ గురించి చెప్పండి, భక్తి, ధ్యానం, పెద్దల పట్ల గౌరవం పెరిగే విధంగా,ముక్యంగా మీ పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకుండా చూడాలి,అలాగే మంచి, క్రమశిక్షణ గురించి చెప్పాలని వివరించారు, అనంతరం వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో స్కూల్ ఇంచార్జి ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న



# చిత్తూరు జిల్లాలో విషాధం ఉరేసుకునే ఆట ఆడాడు

**– ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు**

**తిరుపతి :** ఈ మధ్య కాలంలో ప్రతీ ఒక్క పిల్లాడు ఫోన్ తోనే ఉంటున్నాడు. ఫోన్ లో బొమ్మలు చూపిస్తేనే అన్నం తింటున్నారు. అల్లరి చేయకుండా కూర్చుంటున్నారు. ఆ తల్లిదండ్రులు కూడా బాలుడికి కార్టూన్లు చూడడం అలవాటు చేశారు. అయితే బాలుడు అందులో చేస్తున్న మాదిరిగానే చేయడం వంటివి చేసేవాడు. అదే అతని పాలిట శాపంగా మారింది. బాలుడు ప్రాణాలు కోల్పోయేలా చేసింది. చిత్తూరు జిల్లా కైలాసపురం కస్తూరీ నగర్ లో విషాధం జరిగింది. మూడో తరగతి చదువుతున్న ఎనిమిదేళ్ల సూర్య అనే బాలుడు... ఇంట్లో ఆడుకుంటున్నాడు. కిటీకీ పైనున్న ఎలక్ట్రిక్ పైపుకు తాడును కట్టాడు. ఆపై దాన్ని మెడకు తగిలించుకొని ఆడుకున్నాడు. తల్లిదండ్రులు తమ పనుల్లో బిజీగా ఉండి.. బాలుడిని గమనించలేదు. ఇంతలోనే ఆ తాడు బాలుడి మెడకు బిగుసుకొని ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. విషయం గుర్తించిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూనే.. పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు.. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈక్రమంలోనే బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే బాలుడు ఆడుకుంటూనే ప్రాణాలు కోల్పోయాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. బాలుడు ఎక్కువగా కార్టూన్లు చూస్తాడని, అందులో చూపించినట్లుగా చేస్తాడని అంటున్నారు. గతంలో కూడా ఓసారి ఇలాగే మంచానికి తాడు కట్టి మెడకు చుట్టుకున్నాడని.. కానీ విషయం గుర్తించిన తాను తాడు విప్పి బాబును మందలించినట్లు బాలుడి తండ్రి చెబుతున్నాడు. చనిపోయే ఆట ఆడుకుంటాననంటూ బాబు తరచుగా తల్లితో చెప్పాడని, దానికా తాను బాలుడిని తీవ్రంగా మందలించి కొట్టినట్లు ఆమె తల్లి చెప్పింది. కానీ అదే ఆటతో బాబు ప్రాణాలు కోల్పోతాడని ఎప్పుడూ అనుకోలేదని విలపిస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణంలో ఇటీవలే దారుణం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన 11 ఏళ్ల ఉదయ్ కుమార్ అనే బాలుడు ఆరో తరగతి చదువుతున్నాడు. అయితే బాలుడికి తల్లిదండ్రుల సెల్ ఫోన్ లో వీడియోలు చూసే అలవాటు ఉంది. రోజూలాగే ఆ రోజు రాత్రిపూట భోజనం చేశాడు. అనంతరం ఫోన్ తీసుకొని ఓ గదిలోకి వెళ్లి గడియ పెట్టుకున్నాడు. విషయం గుర్తించని తల్లిదండ్రులు భోజనం చేసి ఇతర పనులు చేసుకున్నారు. బాలుడు చాలా సేపు అవుతున్నా బయటకు రాకపోవడంతో.. తల్లిదండ్రులు చాలా సేపు పిలిచారు. అయినప్పటికీ చడీచప్పుడు లేకపోవడంతో తలుపులు పగులగొట్టారు. అప్పటికే ఉదయ్ ఉరి వేసుకొని ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించాడు. అది చూసిన తల్లిదండ్రులకు అసలు ఏం జరిగిందో అర్థం కాలేదు. గట్టిగా కేకలు వేస్తూ ఏడ్వడంతో స్థానికులంతా వచ్చారు. తలుపులు పగులగొట్టి బాలుడిని నేరుగా ఆస్పత్రికి తరలించారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా... అప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు వెల్లడించారు. అలాగే స్థానికులు పోలీసులకు కూడా సమాచారం అందించగా.. హుటాహుటాన రంగంలోకి దిగారు. పోస్టుమార్టం నిమిత్తం ఉదయ్ మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వేడుకకగా కోయిల్ ఆల్వార్ తిరుమంజనం



**తిరుమల** తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆల్వార్ తిరుమంజనం వేడుకగా జరిగింది. సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆల యం అంతటా శాస్త్రోక్తంగా ఆలయ శుద్ధి నిర్వహించారు అర్చకులు, సిబ్బంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వ హించారు అర్చకులు. ఆనందనిల యం, బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు. ఆలయ శుద్ధి అనంతరం సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

# భారీ కొండ చిలువ కలకలం

**రంగారెడ్డి** రంగారెడ్డి రాజేంద్రనగర్ హసన్ నగర్ లో భారీ కొండచిలువ కలకలం రేపింది. సోమవారం రాత్రి లారీ పార్కింగ్ వద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడిన లారీ డ్రైవర్లు చుట్టుపక్కల వెతికారు. భారీ కొండచిలువ కనపించడంతో వారంతా ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైయారు. కొండచిలువు పోడవు 20 ఫీట్ల దాకా వుంది. స్థానికులుపోలీసులకు, ఆటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. తరువాత కొండచిలువను పట్టుకోని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. మొత్తానికి భారీ కొండచిలువను చూసి పోలీసులు, స్థానికులు కంగు తిన్నారు.

# బీసీ హాస్టల్‌లో ర్యాగింగ్

**– బాలిక జుత్తు కత్తిరించిన క్లాస్ మెట్స్**

**చంద్రగిరి** చంద్రగిరి ప్రభుత్వ సమీకృత బాలికల హాస్టల్ లో ర్యాగింగ్ భూతం పడగ విప్పింది. తొమ్మిదవ తరగతి చదువుతున్నవిద్యార్థిని జుట్టు ను పక్క నే వున్న బాయ్స్ హాస్టల్ విద్యార్థులు కత్తిరించి అమానుషంగా ప్రవర్తించారు. చంద్రగిరి ప్రభుత్వ బాలికల హాస్టల్ పక్కనే వున్న బాయ్స్ హాస్టల్ లోని కొందరు పోకిరీ విద్యార్థులు సభ్య సమాజం తల దించుకునేలా ప్రవర్తించారు. బాధిత బాలికను మానసికంగా వేదించారు. ఈ సమీకృత వసతి గృహం అనేక వివాదాలకు నిలయంగా మారింది. గతం లో ఈ హాస్టల్ లో మత్తు పదార్థాలు కూడా విద్యార్థులు వద్ద దొరికినట్టు సమాచారం. హాస్టల్ లో ఉంటున్న కొదరు విద్యార్థులు గ్యాంగ్ లు గా ఏర్పడి ఇతర విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం బట్టలు విప్పమని బెదిరించడం, కాళ్ళు పట్టమనడం వంటి చేష్టలతో హాస్టల్లో ఉంటున్న విద్యార్థినీ విద్యార్థులను భయభ్రాంతులను గురి చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికైనా పోలీసు వారు ఇటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడే విద్యార్థుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు...

# మరిన్ని స్కామ్‌లు బయటకు రానున్నాయి

**– మంత్రి అమర్ నాథ్**

**విశాఖపట్నం** చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంలో టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. ఇది రాజకీయ కక్ష సాధింపు కాదని స్పష్టం చేశారు. అంతేకాదు, చంద్రబాబు తర్వాత జైలుకి వెళ్లేది ఎవరో మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. త్వరలో మరిన్ని స్కామ్ లు బయటకు వస్తాయని బాంబు పేల్చారాయన.దాదాపు 40 సంవత్సరాలుగా రాజకీయాల్లోకి వచ్చి ఏపీ సీఎంగా పలు అవినీతి అక్రమాలకు పాల్పడిన చంద్రబాబు జైలు పాలయ్యారని. అభినవ వీరప్పన్ చంద్రబాబు ఖైదీ నంబర్ 7691 చంద్రబాబు ఇంతకాలం చట్టం నుంచి తప్పించుకున్నారని . అడవుల్లో ఉన్న వీరప్పన్ ఎలా తప్పించుకోలేకపోయారో అలాగే చంద్రబాబు కూడా తప్పించుకోలేకపోయారని స్కిల్ కుంభకోణం, ఫైబర్ నెట్, అమరావతి ల్యాండ్ ఇలా ఎన్నో స్కాంలు చంద్ర బాబు చేశారని అన్నారు.సీమెన్స్ వ్యవహారాల్లో 371 కోట్ల డబ్బు మీ జేబుల్లోకి వెళ్లిందని కోర్టులు నమ్మా యని,అందుకే చంద్రబాబు జైలుకి

## కడియద్ద మాజీ ఎంపీటీసీ

# తోట యువరాజు కన్నుమూత

**– డిప్యూటీ సీఎం కొట్టుగ్భ్రాంతి**

**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం రూరల్ మండలం కడియద్ద మాజీ ఎంపీటీసీ మెంబర్, మాజీ ఉపసర్పంచ్, వైకాపా సీనియర్ నాయకులు తోట యువరాజు (85) మంగళవారం తెల్లవారుజామున కన్ను మూశారు. గత కొంతకాలంగా అస్వస్థతకు గురైన ఆయన కడియద్ద లోని నివాసంలో తుది శ్వాస విడిచారు. యువరాజు గతంలో కడియద్ద ఎంపీటీసీగా, గ్రామ ఉపసర్పంచ్ గా పదవులు నిర్వహించారు. కడియద్ద గ్రామం అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. స్వతహాగా కాంగ్రెస్ వాది అయిన యువరాజు గత మూడు దశాబ్దాలుగా మండలం తో పాటు గ్రామ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణకు అనుచరుడిగా గుర్తింపు పొందారు. తోట యువరాజుకు భార్య శిరోమణి, కుమారుడు కృష్ణమూర్తి, కుమార్తె ధనలక్ష్మి సంతానం. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణగ్భ్రాంతి కడియద్ద మాజీ ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్, వైకాపా సీనియర్ నాయకులు తోట యువరాజు మృతి పట్ల స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఎంతో అంకితభావం, నిబద్ధతతో యువరాజు కృషి చేసేవారు అన్నారు. ఆయన మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు. కడియద్ద గ్రామం తో పాటు పార్టీ మంచి నాయకుడిని కోల్పోయింది అన్నారు. యువరాజు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.తండ్రి లాంటి వాడిని కోల్పోయా : ముప్పిడి సంపత్.తోట యువరాజు మరణంతో తండ్రి లాంటి వాడిని కోల్పోయానని మాజీ జడ్పిటిసి, తాడేపల్లిగూడెం మండలం గ్రామ సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. యువరాజు మరణ వార్త తెలియగానే కడియద్ద గ్రామానికి వెళ్లి యువరాజు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువరాజు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఓదార్పు ను ఇవ్వాలని భగవంతుని ప్రార్థించారు. 1995లో తాను ఎంపీపీగా ఉండగా యువరాజు ఎంపీటీసీగా ఉండేవారని, తనకు తండ్రిలా ఎన్నో సలహాలు, సూచనలు ఇచ్చి మంచి మార్గంలో నడిపించే వారని గుర్తు చేసుకున్నారు. మంచి ఆహార్యంతో పెద్దరికానికి యువరాజు నిలువెత్తు నిదర్శనంగా ఉండేవారు అన్నారు. ఆయన మరణం తమకు ఎంతో తీరని లోటు అని నివాళులు అర్పించారు. పలువురునివాళులు తోట యువరాజు మృతదేహాన్ని సందర్శించి పలువురు నివాళులర్పించారు. కడియద్ద గ్రామ మాజీ సర్పంచ్ పరిమి వెంకటేశ్వరరావు, గ్రామ వైకాపా నాయకులు యాతం భూరయ్య, పాకనాటి తాతాజీ, దారపురెడ్డి శ్రీనివాస్, గట్టిం సాంబయ్య, ఇంకా పలువురు గ్రామస్తులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# గిరిజనులకు అండగా సీఎం జగన్

**సారవకోట,** గిరిజనులకు అండగా వైఎస్ జగన్మోహనరెడ్డి నిలుస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం గుమ్మపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యాతిధిగా పాల్గొన్నారు. ఈ గ్రామమ్మో ఉన్న గిరిజనులను కలవడం చాలా ఆనందంగా ఉందని ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. వీరికి రహదారి సరిగా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తరువాత రహదారి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్ సమస్య ఉందని తనకు తెలియజేశారని, సింహాద్రి అప్పన్న ఆలయం కావాలని కోరారు. వాటిని అతిత్వరలోనే నిర్మాణం చేపడుతామన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత గిరిజనులకు అధిక ప్రాధాన్యనిస్తున్నారని దీనికి నిదర్శనం గిరిజన వ్యక్తికే ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన హయాంలో తాను ఎమ్మెల్యే ఉండడం నా అదృష్టమని కృష్ణదాస్ పేర్కొన్నారు. గిరిజనులు అడిగిన సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరించి వైసీపీ పార్టీ పట్ల గిరిజనులకు మరింత అభిమానం కల్పించి, ముఖ్యమంత్రికి అండగా ఉండే విధంగా అందరం కలిసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఈజిప్టు యుద్ధ విమానాలకు ఐఏఎఫ్ ఐఎల్-78 ట్యాంకర్‌తో రీఫ్యుయలింగ్..



**పోర్ట్ అలెగ్జాండ్రియా :** భారత వైమానిక దళానికి చెందిన ఐఎల్–78 ట్యాంకర్.. ఈజిప్టు వైమానిక దళానికి చెందిన మిగ్29 ఎం, రాఫేల్ యుద్ధ విమానాలకు ఫుయలింగ్ చేసింది. ఎక్స్ బ్రైట్ స్టార్ 23 పేరుతో ఈజిప్టులో సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. సుమారు 34 దేశాలకు చెందిన త్రివిధ దళాలు ఆ విన్యాసాల్లో తమ సత్తా చూపిస్తున్నాయి. దీనిలో భాగంగా ఇవాళ భారతీయ వైమానిక దళానికి చెందిన ఐఎల్–78 ట్యాంకర్ తన విన్యాసాన్ని ప్రదర్శించింది. ఈజిప్టు సైన్యానికి చెందిన మిగ్29, రాఫేల్ ఫైటర్లకు .. ఆ ట్యాంర్ ద్వారా ఆకాశంలోనే ఇంధనాన్ని నింపారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. అయితే ఈ ఆపరేషన్‌లో భారత వైమానిక దళానికి చెందిన మిగ్29 కూడా పాల్గొన్నది.

# పీవోకే త్వరలో భారత్‌లో కలిసిపోతుంది

**– పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై**

**కేంద్ర మంత్రి వీకే సింగ్ సంచలన వ్యాఖ్యలు**

**న్యూ ఢిల్లీ :** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై కేంద్ర మంత్రి వీకే సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పీవోకే త్వరలో భారత్‌లో కలిసిపోతుందని వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని దౌసాలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతాన్ని (పీవోకే) భారత్‌లో విలీనం చేయాలంటూ పీవోకే ప్రజలు చేస్తున్న డిమాండ్లపై మీడియా కేంద్ర మంత్రిని ప్రశ్నించింది. ఇందుకు ఆయన సమాధానిమిస్తూ.. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) తనంతట తానే భారత్‌లో విలీనమవుతుందన్నారు. అయితే అందుకు కొంత సమయం పట్టొచ్చన్నారు. కాగా, భారతదేశంలో కలుస్తామంటూ ఇటీవలే పీవోకే ప్రజలు భారీ ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి వీకే సింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది

# పక్కా ఆధారాలతోనే అరెస్టు

**– మంత్రి వనిత**

**విశాఖపట్నం** స్కిల్ డెవలప్మెంట్ కేసులో పక్కా ఆధారాలతోనే చంద్రబాబుకు రిమాం డు విధించారని, దీనిలో ఎటువంటి కక్షసాధింపు, దురుద్దేశం లేవని రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత అన్నారు. విశాఖలోని హోటల్లో అధికారిక సదస్సుకు హాజరైన ఆమె ప్రత్యేకంగా విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లా డారు.

చట్టం ఎవ్వరికీ అతీతం కాదని, అందరికీ సమానమేనని చెప్పారు. జైల్లో చంద్రబాబుకు ప్రాణహాని ఉందని చెప్పడం ఊహాజనితమన్నారు. అది సానుభూతి, రాజకీయ లబ్ధి కోసం చేసిన ఆరోపణలు మాత్రమేనని పేర్కొన్నారు. రాజమండ్రి జైలులో ఆయనకు అన్ని సదుపాయాలు, సెక్యూరిటీ ఉంటుందని తెలిపారు. టిడిపి పిలుపునిచ్చిన బంద్ ప్రభావం ఎక్కడా కనిపించలేదని చెప్పారు. దీనిని బట్టే చంద్రబాబుపై రాష్ట్ర ప్రజలకు ఉన్న సానుభూతి అర్థమవుతుందని తెలిపారు.

# కక్ష సాధింపులే జగన్ లక్ష్యం

**– టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

**విజయవాడ** అవినీతి జరిగిందని సృష్టించి చంద్రబాబును కస్టడీలోకి తీసుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కక్ష సాధింపుతోనే కుట్ర చేశారని టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడారు. సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రతిపక్షాలపై కక్ష సాధింపులే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారు. జగన్ జైలుకు వెళ్లొచ్చారని అందరినీ పంపాలని ప్రయత్నిస్తున్నారు. పేద విద్యార్థుల కోసం చంద్రబాబు ఎన్నో విద్యాసంస్థలు తీసుకొచ్చారు. హిందూపురంలో 1200 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. వేలమంది యువతకు ఉపాధి కల్పించిన సంగతి మరిచారా ? అవినీతి జరిగితే ఆధారాలు చూపించాలి కదా? అవినీతి జరిగితే ఛార్జిషీట్ ఎందుకు వేయలేదు ? రాజకీయ కక్షసాధింపులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు. అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు ఒక బ్రాండ్. కక్ష సాధింపులే జగన్ లక్ష్యం. ఎన్నికల్లో పరాజయం తప్పదన్న భయంతోనే ఇలాంటి చర్యలు. జగన్ 16 నెలలు జైల్లో ఉండి వచ్చారు. చంద్రబాబును 16 రోజులైనా జైలులో పెట్టాలని జగన్ కుట్ర పన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ముందుగా గుజరాత్లో ప్రారంభించారు.సీఎం కేవలం పాలసీ మేకర్.. అధికారులే అమలు చేస్తారు. అజేయ కల్లం ప్రతిపాదిస్తే.. ప్రేమ్ చంద్రారెడ్డి అమలు చేశారు. ప్రభుత్వం రూ.370 కోట్లు ఖర్చు చేసింది. 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. డిజైన్ టెక్ సంస్థకు జగన్ ప్రభుత్వం అభినందన లేఖ ఇచ్చింది. జగన్.. ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా? చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడతారని అన్నారు.ఇలాంటివి ఎన్నో చూశాం.. ఎవరికీ భయపడే ప్రసక్తే లేదు. ఉన్న సంస్థలు విధ్వంసం చేసి.. యువతను గంజాయికి బానిస చేశారు. జగన్ చేసే కుట్రలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పుడు గాలికబుర్లు చెబుతున్నారు.. పీల్చే గాలిపై కూడా పన్నులు వేస్తారు. జగన్ పాలనలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడింది. పోలవరం ప్రాజెక్ట్ పడకేసింది. రాజధాని ఏదో తెలియని పరిస్థితి రాష్ట్రంలో వుందని అన్నారు.జగన్ పై పీడీయాక్ట్, ఈడీ, సీబీఐ కేసులు ఉన్నాయి. 10 ఏళ్ళుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నాడు. ప్రజలు అనుభవించింది చాలు.. మార్పుకోసం సైనికుల్లా పనిచేయాలి. మొరిగితే పట్టించుకోను.. అతిక్రమిస్తే ఉపేక్షించను. రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సిన సమయమిది. నేను మీ ముందుంటా.. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. తెలుగువాడి పౌరుషం ఏంటో చూపిద్దామని అయన అన్నారు.

# కాంగ్రెస్ సభలో గందరగోళం

**ఖమ్మం** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల , కార్యకర్తల సమావేశం గందరగోళంలో కొనసాగింది. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నేత వి హనుమంతరావు, కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌద, మాజీ ఎంపి రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పొడెం వీరయ్య, సంభాని చంద్ర శేఖర్ తదితరులు హజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే అక్కడ గందరగోళం ఏర్పాడింది. కార్యకర్తలు ఒకరినొకరు పోటాపోటిగా నినాదాలు చేసారు. విహెచ్ విహెచ్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. స్థానిక నాయకులు పేర్లు చెప్పలేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చివరకు కార్యకర్తలను శాంతింప చేసారు

# చంద్రబాబు అరెస్టు అన్యాయం

**ఏలూరు** తెలుగు దేశం పార్టి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేయించడం అన్యాయమని ఏలూరు జిల్లా తెలుగు దేశం పార్టి కార్యవర్గం ఆరోపించింది. ఏలూరు జిల్లా టి డి పి కార్యాలయం లో మంగళ వారం రాష్ట్ర టి డి పి నాయకత్వం పిలుపు మేరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ పై జిల్లా పార్టీ నాయ కత్వం అవలంబించాల్సిన తక్షణ భవిష్యత్ కార్యా చరణ కార్యక్రమాల పై ఏలూరు పార్ల మెంట్ టి డి పి ఇన్ ఛార్జ్ గ న్నీ వీరాంజ నేయులు అధ్యక్షతన జిల్లా టి డి పి కార్య వర్గం చర్చించింది. ఈ సందర్భంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి గని వీరాంజనేయులు, మాజీమంత్రి కేఎస్ జవహర్, ఏలూరు నియోజవర్గ టిడిపి ఇన్చార్జి రాధాకృష్ణ లు మాట్లాడుతూ రాష్ట్రంలో మచ్చలేని నాయకుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించారని దీని ప్రజలంతా గమనిస్తున్నారని రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు చంద్ర బాబు నాయుడు పై అధికార పార్టీ అవలంబిస్తున్న కక్ష సాధింపు చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు రాష్ట్రంలోని కార్యకర్తలంతా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను ప్రజలకు వివరించి మద్దతు తెలియజేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు ఈ సమావేశంలో జిల్లా నలుమూలల గ్రామాలనుంది టి డి పి నాయకులు.కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్య క్రమం లో పాల్గొన్నారు.

# సీఎం జగన్ కు ఘన స్వాగతం

**గన్నవరం** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లండన్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చారు. ఇవాళ ఉదయం కృష్ణాజిల్లా గన్నవరం ఎయిర్పోర్టో దిగిన సీఎం జగన్ దంపతులకు ఘన స్వాగతం లభించింది. సీఎం జగన్కు గన్నవరం ఎయిర్పోర్ట్ వద్ద సీఎస్, మంత్రులు, డీజీపీ ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం జగన్ దంపతులు రోడ్డు మార్గంలో తాడేపల్లి నివాసానికి బయల్దేరిన క్రమంలో దారి పొడువునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. సీఎం జగన్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ నెల 2న ముఖ్యమంత్రి దంపతులు లండన్ వెళ్లిన సంగతి తెలిసిందే

# బావిలో ముగ్గురు కుటుంబసభ్యులు మృతి

**విజయనగరం** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో దారుణం



చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బావిలో పడి మృతి చెందారు. వారు బావిలో ఎప్పుడు దూకారనేది తెలియకపోయి నప్ప టికీ... మృతదేహాలు బయటకు తేలడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా దంపతుల మృతదేహాలు నీటిలో పైకి తేలాయి. అయితే స్థానిక ప్రజలు విషయం గుర్తించి పోలీసులకు తెలపగా.. హుటాహుటిన వారు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే 46 ఏళ్ల మహముద్దీన్, అతడి భార్య 39 ఏళ్ల షరీష నిషా మృతదేహాలు బావిలో తేలగా.. బయటకు తీశారు. లోపల మరో మృతదేహం ఉన్నప్పటికీ.. దాన్ని బయటకు తీయలేరు. అయితే ఆమె వీరి కూతురు 18 ఏళ్ల ఫాతిమా జహారగా పోలీసులు గుర్తించారు. అయితే చింతలపాలెం గ్రామ పొలాల వద్దకు క్యాబ్ లో వచ్చిన ఈ ముగ్గురు మృతులు... ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తమ 19 ఏళ్ల కుమారుడు అలీకి తెలిపారు. ఫోన్ చేసి విషయం చెప్పి లొకేషన్ కూడా పెట్టి మరీ బావిలో దూకినట్లు తెలుస్తోంది. అలాగే కొత్త వలస సీఐ చంద్రశేఖర్ వివరాలు సేకరిస్తున్నారు. ఇక ఈ సంఘటన పై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజాప్రశ్న



# టికెట్ల కోసం టీ-బీజేపీలో తీవ్ర పోటీ

బీజేపీ నేతలు ఉన్నారు.బీజేపీలో తెలంగాణకు చెందిన నలుగురు ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, సోయం బాపూరావు, ధర్మపురి అర్వింద్‌తో పాటు రాజ్యసభ ఎంపీగా లక్ష్మణ్ కొనసాగుతున్నారు. వీరిలో ఏ ఒక్కరూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకోలేదు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ రాం చందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు సైతం దరఖాస్తు చేసుకోలేదు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అమెరికా పర్యటనలో ఉండటంతో ఆయన దరఖాస్తు చేసుకోలేకపోయారు. ముగ్గురు ఎమ్మెల్యేలుండగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పార్టీ సస్పెండ్ చేసింది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మాత్రమే అప్లికేషన్ ఇచ్చారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దరఖాస్తు చేసుకోలేదు.దరఖాస్తు ప్రక్రియలో పక్షపాత ధోరణి వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాన్య కార్యకర్తలకే అప్లికేషన్లా.? కీలక నేతలకు ఎలాంటి దరఖాస్తు ప్రక్రియ అక్కర్లేదా.? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. బడా నేతలకొక లెక్క చోటా లీడర్లకొక లెక్క అన్నట్లుగా తీరు మారిపోయింది. కీలక నేతల దరఖాస్తులు ఎందుకు రావడంలేదని పార్టీ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసినా రాష్ట్ర నాయకత్వం తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ అప్లికేషన్ చేసుకోవాల్సిందేనన్న హైకమాండ్ ఆదేశాలను ధిక్కరించినట్లేనని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. సర్వే ఆధారంగా టికెట్ కేటాయిస్తారా.? లేక ధన బలం చూసి కేటాయిస్తారా.? అన్నది ఆసక్తికరంగా మారింది.

# 306 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు

చేసిన ఏడీఆర్ నివేదిక ప్రకారం లోక్‌సభ, రాజ్యసభలోని 763 మంది ఎంపీలలో 306 (40 శాతం) మంది తమపై హత్యలు, మహిళలపై దాడి లాంటి నేరారోపణలు ఉన్నట్లు ప్రకటించారు. ఏడీఆర్ నివేదిక క్రిమినల్ కేసులను వర్గీకరించింది. సిట్టింగ్ ఎంపీల్లో 194 మంది అంటే 25 శాతం మంది ఎంపీలు తీవ్రమైన నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై అత్యాచారం లాంటి తీవ్రమైన కేసులు ఉన్నాయి. నేరారోపణలు ఎదుర్కొంటున్న మొత్తం మంది ఎంపీల్లో 139 మంది ఎంపీలు బీజేపీ పార్టీ నుంచి ఉండగా 49 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి ఉన్నట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది.దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి మొత్తం 385 మంది ఎంపీలు ఉండగా అందులో 139 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి 81 మంది ఎంపీలు ఉండగా అందులో 43 మంది నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ కి చెందిన 36 మంది ఎంపీల్లో 14 మంది క్రిమినల్ కేసుల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి 34 మంది ఎంపీలు ఉండగా 13 మంది కేసులు ఎదుర్కొంటున్నారు. జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి 21 మందిఎంపీలు ఉంటే అందులో 13 మందిపై కేసులు ఉన్నాయి. రాష్ట్రీయ జనతాదళ్ పార్టీకి చెందిన ఆరుగురు ఎంపీల్లో ఐదుగురిపై, సీపీఐ పార్టీకి చెందిన 8 మంది ఎంపీల్లో ఆరుగురిపై కేసులు ఉన్నాయి. అవినీతి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ కి 11 మంది ఎంపీలు ఉండగా ముగ్గురు క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీకి 8 మంది ఎంపీలు ఉండగా ముగ్గురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వైసీపీ పార్టీకి చెందిన ఎంపీలు 31 మంది ఉండగా అందులో 13 మంది నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. టీఆర్ఎస్ పార్టీకి 16 మంది ఎంపీలు ఉండగా ఆరుగురు ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ముగ్గురిపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. తెలుగు దేశం పార్టీకి నలుగురు ఎంపీలు ఉండగా ఒక్కరు నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.11 మంది సిట్టింగ్ ఎంపీలపై ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302 ప్రకారం హత్యకు సంబంధించిన కేసులు ఉన్నాయి. 32 మంది ఎంపీలపై ఐపీసీ సెక్షన్ 307 ప్రకారం హత్యాయత్నానికి సంబంధించిన కేసులు ఉన్నాయి. 21 మంది ఎంపీలపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. అందులో నలుగురు ఎంపీలపై ఐపీసీ సెక్షన్ 376 ప్రకారం అత్యాచారానికి సంబంధించిన అభియోగాలు ఉన్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి సిట్టింగ్ ఎంపీలు నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. 108 మంది ఎంపీల్లో 49 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. తర్వాతి స్థానంలో తమిళనాడు రాష్ట్రం ఉంది. మొత్తం 57 మంది ఎంపీలు ఉండగా 25 మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి.

## ఎన్నికల నిర్వహణకు

# వేగంగా ఏర్పాట్లు

జరగాల్సి ఉండడంతో కమిషనర్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఆయా రాష్ట్రాల్లో ఏర్పాట్లను సమీక్షించనున్నారు. ఇందులో భాగంగానే సీఈసీ తెలంగాణలో తాత్కాలిక పర్యటన తేదీలను రాష్ట్ర అధికారులకు పంపింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర అధికారులు ఓటర్ల జాబితా నుంచి పోలింగ్ కేంద్రాలు, పోలీసు బందోబస్తు, బోగస్ ఓటర్ల ఏరివేత, ఎన్నికల నిర్వహమ ఏర్పాట్లు తదితర సమాచారాన్ని రూపొందిస్తున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కూడా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. అలాగే 2012కు ముందు ఏపీ సిరీస్ తో 13 నుంచి 14 అంకెలతో ఉన్న ఓటరు గుర్తింపు కార్డులను అధికారులు గుర్తించారు. దేశవ్యాప్తంగా ఓటరు కార్డు సంఖ్య 10 అంకెలకు తగ్గించింది. రాష్ట్రంలోని 47 లక్షల 22 వేల 763 మంది ఓటర్ల కార్డు నంబర్లు మారాయి. వారికి నూతన ఫొటో ఓటరు కార్డులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని కొత్త కార్డులను పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో కొంతమంది కొత్త ఓటరు కార్డులు పొందారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఈసీ పర్యటన ముగిసిన తర్వాత ఢిల్లీలో ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తుంది. సానుకూల పరిస్థితులు ఉన్నాయని ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ విడుదలపై నిర్ణయం తీసుకుంటుందట.

### సోమవారం అధికారులతో సీఈఓ వీడియో కాన్ఫరెన్స్

నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాదు నుంచి సోమవారం సంయుక్త ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం భాగంగా నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, లింగ నిష్పత్తి వారీగా దరఖాస్తు ఫారాలను పరిశీలించి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.

# చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్ తిరస్కరణ

భద్రత ఉంటుందని ఏఏజీ కోర్టుకు వివరించారు.చంద్రబాబు భద్రత కోసం తీసుకున్న చర్యలపై హోం శాఖ ముఖ్య కార్యదర్శి, జైళ్ల శాఖ డీజీ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న హరీష్ కుమార్ గుప్తా రాసిన లేఖను అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఏసీబీ స్పెషల్ కోర్టు ముందు ఉంచారు. ఈ సందర్భంలో లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. చంద్రబాబుకి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ప్రత్యేక భద్రత ఉందన్నారు. వార్డులో ప్రత్యేక గది కేటాయించామని ఆ ప్రాంతంలో శానిటైజ్ చేసి జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ప్రత్యేక వార్డు వద్ద భద్రత కోసం ఆర్మ్‌డ్ గార్డుల ఏర్పాటు చేసి ఎవరికీ అనుమతి లేదన్నారు. చంద్రబాబు గది ప్రత్యేకంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉందన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరిండిండెంట్ 24/7 పర్యవేక్షిస్తున్నారన్నారు. అటు, చంద్రబాబు నాయుడు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ ఆయనకు జైలులో ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. కరుడుగట్టిన నేరస్థులు, మావోయిస్టులు అదే జైల్లో ఉన్నారని, ఆయనకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎన్ఎస్‌జీ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు వివరించారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. ఈ వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

# కేంద్రపాలిత ప్రాంతంగా ముంబై.?

న్యూఢిల్లీ / ముంబై (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా ప్రత్యేక పార్లమెంటు సమావేశాలకు పిలుపునిచ్చింది. ఈనెల 18 నుంచి 22 వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పేర్కొంది. అయితే ఈ ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఏం చర్చిస్తారు అసలు ఎజెండా ఏంటి అన్నది మాత్రం ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం వెల్లడించలేదు. ఈ నేపథ్యంలోనే రకరకాల ఊహాగానాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే సంచలన కామెంట్లు చేశారు. ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం ముంబై నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతోపాటు ముంబైలో ఉన్న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలను గుజరాత్ రాష్ట్రానికి తరలించేందుకు కేంద్రం సిద్ధమైందని ఆరోపించారు. నోట్ల రద్దు, మణిపూర్ హింస, కరోనా మహమ్మారి వంటి సమయంలో ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించని మోదీ సర్కార్ ఇప్పుడు పెట్టడానికి గల కారణం ఏంటని నానా పటోలే మండిపడ్డారు. మహారాష్ట్ర నుంచి ముంబైని విడదీసేందుకే ఈ సమావేశాలు పెడుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముంబై ఒక అంతర్జాతీయ నగరం దేశ ఆర్థిక రాజధాని అన్న నానా పటోలే అలాంటి ముంబై నగరం నుంచి ప్రస్తుతం ఎయిర్ ఇండియా, ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ , డైమండ్ మార్కెట్ వంటి ఎన్నో పవర్ హౌస్‌లను తరలించే యత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.
కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రకు వ్యతిరేకంగా చేస్తున్న చర్యలను తాము ఏ మాత్రం సహించబోమని నానా పటోలే హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటి వాటికి గతంలో అధికారంలో ఉన్న శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), ఎన్సీపీ, కాంగ్రెస్‌లతో కూడిన మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం వ్యతిరేకించి.. కేంద్రం చర్యలను అడ్డుకుందని గుర్తు చేశారు. దీంతో తాజాగా ఇప్పుడు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని బీజేపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పని చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఈనెల 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపిన కేంద్రం ఎందుకు నిర్వహిస్తున్నామన్నది మాత్రం వెల్లడించలేదు. దీంతో దేశవ్యాప్తంగా రకరకాల వార్తలు వెలువడుతున్నాయి. జమిలీ ఎన్నికల కోసమేనని కొందరు దేశం పేరు మార్చుతున్నారని మరికొందరు యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లు పెడతారని ఇంకొందరు ఇలా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఊహాగానాలకు తెర లేపుతున్నారు. అయితే ప్రత్యేక సమావేశాల ఎజెండాను నిబంధనల ప్రకారం వెల్లడిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అయితే ఎలాంటి సూచనలు చేయలేదు.

# కేసీఆర్ కు పొంగులేటి సవాల్

రెండు స్థానాల నుంచి పోటీ చేస్తానని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్ తో పాటు కామారెడ్డి నుంచి కూడా బరిలోకి దిగనున్నట్టు పేర్కొన్నారు. దీనిపై ప్రత్యర్థి పార్టీల నాయకులు స్పందిస్తూ ఓటమి భయంతోనే కేసీఆర్ రెండు స్థానాల నుంచి బరిలోకి దిగడానికి సిద్ధమవుతున్నారని విమర్శించారు. అయనప్పటికీ రెండు స్థానాల్లోనూ కేసీఆర్ కు ఓటమి తప్పదని కాంగ్రెస్ ఘాటు వ్యాఖ్యలు చేసింది.తాజాగా ఖమ్మం జిల్లాకు చెందిన, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ కేసీఆర్ కు సవాల్ విసిరారు. గజ్వేల్, కామారెడ్డితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించాలంటూ పేర్కొన్నారు. "వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తో పాటు మైనార్టీలు ఎక్కువగా ఉండే కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేస్తున్నారు. అయితే, ఆ రెండు నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేయాలని" పొంగులేటి సవాల్ విసిరారు. కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేస్తే ఆయనపై తాను పోటీ చేస్తానంటూ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ను వీడటం గురించి మాట్లాడుతూ తనకు, కుటుంబానికి ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసినా కుటుంబసభ్యులతో చర్చించాకే బీఆర్ఎస్ గుడ్ బై చెప్పాననీ, ప్రజలు తనతో ఉన్నారని చెప్పారు.

# కేటీఆర్...పెద్ద పెద్ద మాటలు మాట్లాడొదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజకీయాల్లో అనుభవం లేని వ్యక్తి కేటీఆర్ అని, ఆయన మీడియాతో చేసిన చిట్ చాట్‌తో కేటీఆర్‌కి ఏమీ తెలియదని అర్థం అయిపోయిందని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణలో బానిసత్వ పార్టీ ఎవరిదో తెలిసిపోతోందని అన్నారు. కొద్ది రోజుల క్రితం మంత్రి కేటీఆర్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కలిసిన వెంటనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో కదలిక లేదని అన్నారు. "మా చెల్లిని అరెస్ట్ చేయకండి ఎన్నికలు ఎప్పుడైనా పెట్టుకోండని కేటీఆర్ అమిత్ షాకి చెప్పి వచ్చారు" అని కోమటిరెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌ను గతంలో బండ భూతులు తిట్టిన దానం నాగేందర్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని పార్టీ నుంచి తీసేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ద్రోహులను పార్టీ నుంచి వెళ్లగొట్టాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రక్రియ మొదలు పెట్టిన సమయంలో కేటీఆర్ అమెరికాలో ఉన్నారని, రెండో దశ ప్రక్రియ మొదలు అయిన వెంటనే తెలంగాణకు వచ్చారని కోమటిరెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ కోసం తమతో పొత్తు పెట్టుకున్నాడని, అప్పట్లో వైఎస్ వద్దు అంటున్నాకానీ తాము ఎదిరించి మాట్లాడామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చింది అంటే, బ్రిటిష్ వాళ్ళు స్వాతంత్రం ఇచ్చినట్టు ఉందంటున్నాడని అన్నారు. అసలు కేసీఆర్ దీక్ష చూసి తెలంగాణ ప్రకటన రాలేదని కోమటిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది కాలేజీ పిల్లలు చనిపోతున్నారని ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ప్రకటన చేశారని అన్నారు. అలాంటిది ఆ తెలంగాణ పేరుతో ఇప్పుడు కేటీఆర్ లక్షల కోట్లకు అధిపతి అయ్యారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. "కేటీఆర్. వెంట ఉన్న వారు అంతా తెలంగాణ ద్రోహులే. దానం నాగేందర్ తెలంగాణ ఉద్యమకారులను కొట్టాడు. తలసాని శ్రీనివాస్, సబితా ఇంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి లాంటి ద్రోహులు మీ పార్టీలో ఉన్నారు. పువ్వాడ అజయ్ కి, తెలంగాణ ఉద్యమానికి సంబంధం ఏముంది. సీహెచ్ మల్లారెడ్డి పాలు, పూలతో పాటు భూములు కూడా అమ్ముకున్నాడు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడొద్దు. తెలంగాణ ద్రోహులు అంతా మీ వెనుకే ఉన్నారు.

### బానిసలుగా బీఆర్ఎస్ నేతలు

తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీ, పద్మ దేవేందర్ రెడ్డిని కేసీఆర్ బానిసల్లాగా చూస్తున్నారు. మంత్రులకు అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం బానిసత్వం కాదా? హోం మినిస్టర్ గా ఉన్న మహమూద్ అలీ కేసీఆర్ చేతికి దట్టీ కట్టడానికి తప్ప దేనికీ పనికిరాడు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రులు అవుతారు. బీఆర్ఎస్ పార్టీలో ఇప్పుడు కేసీఆర్, తర్వాత కేటీఆర్, ఆ తర్వాత హిమాన్షు రావు ముఖ్యమంత్రి అవుతారు. కాంగ్రెస్ మీద కూడా ఆరోపణలు చేస్తున్నారు. సోనియా గాంధీని ఇంకోసారి అంటే పాపం తగులుతది. సోనియా గాంధీతో గ్రూప్ ఫోటో ఎందుకు దిగావు కేటీఆర్? ప్రభుత్వానికి ఇంటర్ పరీక్షల పేపర్లు దిద్దడం రాదు. టీఎస్పీఎస్సీ పరీక్షలు పెట్టలేవు కానీ మాపై మాట్లాడుతున్నారు" అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు.

# చంద్రబాబు నిర్మించిన జైల్లోనే ఆయనను కట్టిపారేశారు

అనంతరం భువనేశ్వరి మీడియాతో భావోద్వేగంగా మాట్లాడారు. చంద్రబాబును జైలులో చూసి బయటకు వస్తుంటే తనలో ఒక భాగం అక్కడే వదిలేసి వస్తున్నట్టుగా అనిపించిందంటూ బరువైన హృదయంతో మాట్లాడారు. చంద్రబాబు నిర్మించిన బిల్డింగ్‌లోనే ఆయనను కట్టిపడేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జైలులో నెంబర్ వన్ సౌకర్యాలున్నట్టుగా ఏం కనిపించలేదని అనుమానం వ్యక్తం చేశారు. చన్నీళ్లతో స్నానం చేయాల్సి వస్తోందని సౌకర్యాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన సెక్యూరిటీ గురించే తనకు భయంగా ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు భువనేశ్వరి. జైలులో కూడా ఆయన ప్రజల కోసమే ఆలోచిస్తున్నారన్నారు. తాను ఆరోగ్యంగానే ఉన్నా అని చెప్పినట్టు తెలిపారు. అయితే.. ఇది కుటుంబానికి చాలా కష్ట సమయమని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 24 గంటలు ప్రజల కోసం ఆలోచించే చంద్రబాబును ఏమీ లేని కేసులో అరెస్టు చేసి ఇలా బందీని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు కుటుంబం కంటే ప్రజలే ముఖ్యమని చాలా సార్లు చెప్పారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ ఎప్పటికీ ప్రజల కోసమే నిలబడుతుందని భువనేశ్వరి తెలిపారు. తెలుగు ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన బాబు ఈరోజు ఇలా జైలులో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇలాంటి సమయంలోనే తెలుగు ప్రజలు, టీడీపీ శ్రేణులు ఆయనకు ధైర్యంగా నిలబడాలని భువనేశ్వరి కోరారు.

### చంద్రబాబును కలిసిన కుటుంబసభ్యులు..

ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబుని కుటుంబసభ్యులు కలిశారు.

చంద్రబాబును సతీమణి భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి జైలుకు వెళ్లి కలిసి పరామర్శించారు. వారికి 45 నిమిషాలు మాట్లాడేందుకు అధికారులు సమయం కేటాయించారు. కేవలం ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పించడంతో భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముగ్గురికే ములాఖత్ కు ఛాన్స్ ఇవ్వడంతో బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, ఆమె భర్త భరత్ కు నిరాశే ఎదురైంది. వారు సైతం చంద్రబాబును కలిసేందుకు రాజమండ్రి జైలుకు వెళ్లారు. కానీ టీడీపీ అధినేతకు కలిసేందుకు వారికి అవకాశం రాలేదు.

# మే లోనే తెలంగాణ ఎన్నికలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల హడావిడి జోరుగా నడుస్తోంది. షెడ్యూల్ ప్రకారమైతే ఈ ఏడాది డిసెంబర్‌లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. అందుకోసమే అన్ని రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి కూడా. ఈ నేపథ్యంలోనే మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ పదో తారీఖులోపు నోటిఫికేషన్ వస్తేనే తెలంగాణలో డిసెంబర్ లేదా జనవరిలో ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందన్నారు. కానీ అక్టోబర్‌లో నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపించడం లేదని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్నికలు కూడా ఏప్రిల్, మే నెలలోనే జరిగే అవకాశం ఉందని కీలక కామెంట్లు చేశారు. అయితే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తెలంగాణ ఎన్నికలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుంది. వర్షాకాల సమావేశాల తర్వాత.. నవంబర్ మూడో వారం తర్వాత శీతాకాల సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11న ముగియగా 40 రోజుల్లోపే మళ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తుండడం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.ఇదిలా ఉంటే ఈ ప్రత్యేక సమావేశాలే నేపథ్యంగా ఈ నెల 15వ తారీఖున ప్రగతిభవన్‌లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. కాగా ఇప్పటికే గులాబీ బాస్ పలు సమావేశాల్లో తెలంగాణ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని స్పష్టం చేశారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ పెద్దలు కూడా ఇదే మాటను చెప్తూ వచ్చారు. అయితే ఈ మధ్య జమిలి ఎన్నికల విషయం తెరమీదికి రావటంతో మరోసారి తెలంగాణ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నది చర్చకు తెరలేపింది. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయా లేదా కేటీఆర్ అన్నట్టుగా మేలో నిర్వహిస్తారా అన్నది స్పష్టం కావాలంటే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వరకు ఆగాల్సిందే మరి.

## అక్టోబర్ పదో తేదీలోపు

# ఏపీ అసెంబ్లీ రద్దు

వస్తే డిసెంబర్ లో ఎన్నికలు జరుగుతాయని ఎక్కువ మంది భావిస్తున్నారు. సీఎం జగన్ కూడా ఈ దిశగానే కసరత్తు చేసుకుంటున్నారని అంటున్నారు. ప్రస్తుతం ఏపీలో ఉన్న పరిస్థితులతో వెంటనే ఎన్నికలకు వెళ్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్ముకుంటున్నారు. అందుకే ఆయన ప్రిపరేషన్స్ ప్రారంభించాలని అనుకుంటున్నారు. ఈ నెల ఇరవయ్యే తేదీ లోపు అసెంబ్లీని సమావేశపర్చాల్సి ఉంది. ఆరేడు రోజుల పాటు అసెంబ్లీని సమావేశపర్చి వారం పాటు తాను చేసిన పనుల గురించి ప్రజెంటేషన్ ఇస్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అంటే ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమం మొత్తం ప్రజల ముందు పెడతారని అంటున్నారు. ఇది ఎన్నికలకు సన్నాహమేనని చెబుతున్నారు.

### చుట్టుముడుతున్న ఆర్థిక సమస్యలు

ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఇప్పటికే పలు పథకాలకు బటన్స్ నొక్కాల్సి ఉంది. కానీ నెలాఖరు వచ్చే సరికి ఆర్బీఐ దగ్గర ఓవర్ డ్రాఫ్ట్ కు వెళ్తే తప్ప జీతాలు, పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఆర్బీఐ దగ్గర ఐదున్నర నెలలు కూడా పూర్తి కాకుండానే నలభైవేల కోట్లకుపైగా అప్పు తెచ్చుకున్నారు. ఇది కేంద్రం ఇచ్చిన పరిమితులు దాటిపోయింది. ఆరు నెలలలో బడ్జెట్ అంచనాలంత అప్పు చేసేసినట్లవుతుంది. తర్వాత అప్పులు దొరకడం కూడా కష్టమన్న వాదన వినిపిస్తోంది. వచ్చే ఏడాది మార్చి వరకూ ఇలా నెట్టుకు రావడం కష్టమవుతుందని ఇప్పుడే ఎన్నికలకు వెళ్తే చాలా సమస్యలు పరిష్కారమవుతాయని అంచనా వేస్తున్నారు.

### కేంద్రం నిర్ణయాన్ని బట్టే

అయితే ముందస్తుకు వెళ్లాలంటే కేంద్రం సానుకూలత తప్పనిసరి. ఇప్పటికే ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియకు ఈసీ సన్నాహాలు చేస్తోంది. కానీ ఎలా చూసినా ఏపీకి సంబంధఇంచిన ప్రక్రియను అధికారికంగా ప్రారంభించలేరు. అసెంబ్లీ రద్దు అయిన తర్వాతనే ప్రారంభిస్తారు. కేంద్రం జమిలీ ఎన్నికలపై ఆలోచన చేస్తోంది. అదే ఆలోచన ఉంటే పార్లమెంట్ తో జరగాల్సిన రాష్ట్రం ఎన్నికలను ముందుకు జరిపేందుకు అంగీకరించదు. అంటే జగన్ అసెంబ్లీని రద్దు చేస్తే రాష్ట్రపతి పాలన విధిస్తారు కానీ ఎన్నికలు పెట్టారు. మొత్తం కేంద్రం అనుమతితోనే జగన్ మోహన్ రెడ్డి ముందస్తు ఎన్నికలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**పత్తికొండ** ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని ఆర్డీవో మోహన్ దాస్ అన్నారు పట్టణంలోని ఆర్డిఓ ఆఫీస్ లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన శాంతి సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా పత్తికొండ డి.ఎస్.పి శ్రీనివాసులు రెడ్డి,హాజరై మాట్లాడా రు. శాంతికి మారుపేరు పత్తికొండ అని ఏ పండగ జరిగిన శాంతియుతంగా జరుపుకొంటారని అన్నారు. ఈ ఏడాది కూడా వినాయక చవితి ఉత్సవాలు అం గరంగ వైభవంగా నిర్వహించి ఎలాంటి గొడవలకు ఆస్కారం ఇవ్వొద్దని సూచించారు. అదేవిధంగా రోడ్లపై ఏర్పాటు చేయకుండా వాహనాలు వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరిం చాలని సూచించారు. సీఐ మురళీమోహన్ మాట్లా డుతూ వినాయక మండపాలు వద్ద ఏమి జరిగినా నిర్వాహకులదే బాధ్యతని అన్నారు. డీజేలకు సంబర దించి ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో వివరిస్తామని తెలిపారు. తాసిల్దార్ విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్ర మాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. సమావేశంలో తుగ్గలి ,మద్దికేర ,జొన్నగిరి ,దేవనకొండ ,పత్తికొండ ,ఎస్సైలు పాల్గొన్నారు ఎంపీడీవో కవిత, విద్యుత్ శాఖ ఏఈ, ఫైర్ ఎస్ ఐ వివిధ కుల సంఘాల పెద్దలు, హిందూ వాహిని సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహ కులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అన్నం పెట్టాలనే ది టీడీపీ లక్ష్యం



**తాడేపల్లిగూడెం** పేదలందరికీ పట్టెడన్నం పెట్టాలనె లక్ష్యంతో నాడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు అన్నారు . నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లికార్జున రావు ఆధ్వర్యంలో జరుగుతున్న 57 వారం అన్న క్యాంటీన్ వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు పట్నల రాంపండు ప్రారంభించారు. తెలుగుదేశం నాయకులు దాట్ల బాలాజీ కుమారుడు చిరంజీవి పార్థ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంపండు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ఎత్తివేయడం వలన ఎంతోమంది పాదచారులు, కూలి పనుల కోసం పట్టణాలకు వలస వచ్చిన వారు, అర్ధ ఆకలితో అలమరిస్తున్నారనీ అన్నారు. అందరికీ అన్నం పెట్టాలని ఆలోచనతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తిరుమల లారీ అసోసియేషన్ అధ్యక్షులు దొడ్ల బాలాజీని టిడిపి నేతలు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, వాడపల్లి సుబ్బరాజు, ఆకాశపు స్వామి, బండి పెద్దిరాజు, మునగపాటి పరుశురాం, ముప్పిడి రమేష్, చెప్పుల వాసు, ముత్యాల శ్రీనివాసరావు, పసలపూడి రాంబాబు, షేక్ బాజీ, కిలాడి సాయి, సంతోష్ రావు, కే రామకృష్ణ, వీర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెదకాపులో విలన్ రోల్‌లో శ్రీకాంత్ అడ్డాల




పెదకాపు-1 ట్రైలర్ సంచలనం రేపింది. కుల రాజకీయాలతో అణచివేతకు గురవుతున్న ఓ గ్రామంలో వెనుకబడిన కులానికి చెందిన ఓ కుర్రాడు వాళ్లకు ఎదురితిరిగి చేసిన పోరాటం ఎక్కడి వరకు తీసుకెళ్లిందనే కాన్సెప్ట్‌ను ట్రైలర్‌లో వివరించారు. ఒక్క ట్రైలర్‌తోనే సినిమాపై హైప్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఇక ఈ ట్రైలర్‌లో మరో షాకింగ్ విషయమేంటంటే దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఓ కీలకపాత్రలో కనిపించడం.ఆయన నోటి వెంట వచ్చిన డైలాగ్స్ బట్టి చూస్తే ఈ సినిమాలో ఈ పాత్ర కీలకం కాబోతుందని ఇట్టే అర్థమయిపోయింది. నిజానికి అడ్డాల తను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసినప్పుడే కొన్ని సినిమాల్లో అలా కెమెరా ముందు కనిపించి వెళ్లాపోయాడు. ఇక ఇప్పుడు ఏకంగా కీ రోల్ ప్లే చేయడమంటే విశేషమనే చెప్పాలి. ఇప్పటికే ఎంతో మంది దర్శకులు నటులుగా మారారు. కాశీ విశ్వనాథ్, దాసరి నారాయణ రావు ఈ మధ్య తరుణ్ భాస్కర్, సముద్ర ఖని ఇలా వీళ్లందరు ఫుల్ టైమ్ నటులుగా కూడా రాణించారు. ఇప్పుడదే బాటలో అడ్డాల కూడా అడుగులేశాడు. ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో తను నటుడిగా మారడానికి కారణాన్ని కూడా అడ్డాల వెల్లడించాడు. ముందుగా ఆ క్యారెక్టర్‌కు మలయాళ నటుడు, రోమంచమ్ ఫేమ్ శౌబిన్ షహీర్‌ను అనుకున్నామని. తను కూడా ఆ రోల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని అడ్డాల వెల్లడించాడు. అయితే ఏమైందో తెలీదు కానీ అతను షూటింగ్‌కు రాలేదట, దాంతో అప్పటికప్పుడు మరో ఆర్టిస్టును వెతికే క్రమంలో తన అసోసియేట్ కిషోర్ ఆ క్యారెక్టర్‌ను తననే చేయమని ఒప్పించడంతో నటుడిగా అవతారమెత్తాల్సి వచ్చుయిందని అడ్డాల చెప్పుకొచ్చాడు. సగటు విలన్‌కు ఉండాల్సిన అన్ని లక్షణాలు శ్రీకాంత్‌లో పుష్కలంగా కనిపించాయి. ఇక భవిష్యత్తులో పలు డైరెక్టర్‌ల మాదిరిగానే శ్రీకాంత్ కూడా నటుడిగా బిజీ అవుతాడో చూడాలి మరి. పెద్దకాపు-1 సినిమాతో నిర్మాత మిర్యాల రవిందర్ రెడ్డి మేనల్లుడు హీరోగా పరిచయమవుతున్నాడు.

## ఆహాలో సెప్టెంబర్ 15 నుంచి ఆడియెన్స్‌ను

# అలరించనున్న 'మాయా పేటిక'



ఎప్పటికప్పుడు సరికొత్త ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోన్న వన్ అండ్ ఓన్లీ తెలుగు ఓటీటీ ఆహా. ఈ సెప్టెంబర్ 15, శుక్రవారం నుంచి అందరిలో ఆసక్తిని రేకెత్తించి అలరించిన వైవిధ్యమైన చిత్రం 'మాయా పేటిక'ను స్ట్రీమింగ్ చేయనుంది. ఈ చిత్రాన్ని రమేష్ రాపర్తి డైరెక్ట్ చేశారు. రొటీన్ కథాంశాలకు భిన్నంగా తెరకెక్కిన 'మాయా పేటిక' సినిమా పాయింట్, అందులో నటించిన టాలెంటెడ్ యాక్టర్స్, టెక్నీషియన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. పాయల్ రాజ్‌పుత్, విరాజ్ అశ్విన్, సిమ్రత్ కౌర్, రజత్ రాఘవ్, సునీల్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ రెడ్డి, హిమజ, శ్యామల తదితరులు ఈ చిత్రంలో నటించారు. మంచి కథనం, నటీనటుల పెర్ఫామెన్స్, విభిన్నంగా సాగే కథనం ఆడియెన్స్‌కు ఓ సరికొత్త అనుభూతినిస్తుంది.ఓ నిర్మాత టాలీవుడ్ స్టార్ పాయల్ (పాయల్ రాజ్‌పుత్)కి ఖరీదైన స్మార్ట్ ఫోన్‌ను బహుమతిగా ఇస్తాడు. ఆ స్మార్ట్ ఫోన్ చుట్టూ తిరిగే కథతో సినిమా తెరకెక్కింది. ఆ ఫోన్‌లో అద్భుతమైన ఫీచర్స్‌ను గమనించిన పాయల్ తనకు తెలియకుండానే ఫోన్‌తో అనుబంధాన్ని ఏర్పరుచుకుంటుంది. అయితే అనుకోని సమస్య రావటంతో ఆ ఫోన్‌ని తన అసిస్టెంట్‌కు ఇచ్చేస్తుంది. అక్కడి నుంచి స్మార్ట్ ఫోన్ తన సాహసయాత్రను కొనసాగించటం మొదలు పెడుతుంది. ఒక్కొక్కరి చేతులు మారుతూ వివిధ ప్రాంతాల్లోని వ్యక్తుల చేతుల్లోకి అది చేరుతుంది. ఆ ఫోన్‌ను సొంతం చేసుకున్న ప్రతీ వ్యక్తి అనిర్వచనీయన అనుభూతికి లోనవుతాడు. అయితే ఈ ఫోన్ ఒక సాధనమే కదా, మరి ఇది మన చేతుల్లో ఉండటం అనేది వరమా? శాపమా? అనే ప్రశ్నను లేవనెత్తుతుంది.'మాయా పేటిక'అనేది స్మార్ట్ ఫోన్ గురించి, దానితో ముడిపడిన యజమానుల గురించిన ఆకట్టుకునే ఘటనలను, హాస్యభరితమైన పరిస్థితులను మనకు పరిచయం చేస్తుంది. ఎంటర్‌టైన్‌మెంట్, సర్‌ప్రైజింగ్ చేస్తూనే స్మార్ట్ ఫోన్ అందరి మధ్య తెలియని ఓ బంధాన్ని ఏర్పరుస్తుంది. వ్యక్తులను ఒకచోటికి తీసుకురావటమే కాదు.. వారి మధ్య బంధాలను గురించి కూడా ఆలోచింపచేసేలా చేస్తుంది.'మాయా పేటిక' చిత్రాన్ని మాగుంట శరత్ చంద్రా రెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి నిర్మించారు. గుణ బాల సుబ్రమణియన్ ఈ చిత్రాన్ని నిర్మించారు.అందరి జీవితాల్లో మనకు తెలియకుండానే ఓ మాయాజాలాన్ని ఏర్పరిచిన స్మార్ట్ ఫోన్ అందరినీ మంత్ర ముగ్ధులను చేస్తుంది. ఆ ప్రపంచాన్ని సెప్టెంబర్ 15న ఆహాలో మాయా పేటిక చిత్రం ద్వారా వీక్షించటానికి సిద్ధంగా ఉండండి.

# ప్రభాస్ స్పిరిట్‌పై

# అభిమానుల ఆశలు




బాహుబలి-2 హిట్ తర్వాత ఏ మాత్రం గ్యాప్ తీసుకోకుండా ఒకేసారి మూడు, నాలుగు సినిమాలు చేసినా ప్రభాస్‌కు ఎక్కడా హిట్ దొరకలేదు. ఇక రాధేశ్యామ్ సినిమా ప్రభాస్ కెరీర్‌లో అత్యధిక నష్టాలు తెచ్చిపెట్టిన సినిమాగా వరస్ట్ రికార్డు క్రియేట్ చేసింది. ఇక ఎన్నో వాయిదాల తర్వాత ఈ ఏడాది రిలీజైన ఆదిపురుష్ సినిమాకు ట్రోల్స్‌లో ఎన్ని రకాలుంటాయో అన్ని వాడేవారు నెటిజన్లు. రామాయణం కథను కించపరిచాడని కామెంట్స్ చేశారు.

ఇక ప్రస్తుతం ప్రభాస్ ఆశలన్నీ సలార్ పైనే ఉన్నాయి. బాహుబలి తర్వాత ప్రభాస్‌కు ఆ రేంజ్ హిట్టు సలారే తెచ్చిపెడుతుందని అందరూ ధీమాగా ఉన్నారు. అయితే అనూహ్యంగా సలార్ కూడా పోస్ట్ పోన్ అయింది. ఇప్పటివరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌పై క్లారిటీ లేదు. దీనితో పాటుగా ప్రభాస్.. కల్కి, మారుతితో హార్రర్ సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి. కాగా ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సగటు ఆడియెన్ సైతం అమితాసక్తితో చూస్తున్న ప్రాజెక్ట్ స్పిరిట్. సందీప్ రెడ్డి దర్శకత్వం వహించబోతున్న ఈ సినిమాపై జనాల్లో మాములు అంచనాల్లేవు. పైగా ఈ సినిమాలో ప్రభాస్ తొలిసారి పోలిస్ గెటప్ వేయనున్నాడు. మాములుగానే సందీప్ రెడ్డి తన సినిమాల్లో హీరోల క్యారెక్టర్‌ను యాంగర్ టోన్‌లో రాసుకుంటుంటాడు. అంటే వీళ్లకు కోపం ముక్కుమీదే ఉంటుంది. అలాంటిది పోలిసు పాత్రలో ఇంకేంత యాంగర్‌గా చూపించబోతున్నాడో అని అప్పుడు డార్లింగ్ ఫ్యాన్స్ ఊహాల్లోకి తేలిపోతున్నారు.

ప్రస్తుతం సందీప్‌తో యానిమల్ సినిమా చేస్తున్నాడు. డిసెంబర్ 1న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై నార్త్ సహా సౌత్ ఆడియెన్స్‌లో కూడా మంచి హైపే నెలకొంది.

ఇక ఈ సినిమా పూర్తవ్వగానే సందీప్ రెడ్డి స్పిరిట్ ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేయబోతున్నాడట. ఇక ఈ సినిమా షూటింగ్‌ను వచ్చే ఏడాది జూన్ నుంచి ప్రారంభించబోతున్నట్లు చిత్ర నిర్మాత భూషణ్ కుమార్ వెల్లడించాడు. ఈ వార్తతో ప్రభాస్ ఫ్యాన్స్ సంబురాలు చేసుకుంటున్నారు.

# తంతిరం టీజర్‌కు అనూహ్యమైన స్పందన..

## త్వరలోనే ప్రేక్షకుల ముందుకు సినిమా.



సినిమా బండి ప్రొడక్షన్స్ బ్యానర్ పై శ్రీకాంత్ గుర్రం, ప్రియాంక శర్మ హీరో హీరోయిన్ గా నటించిన చిత్రం తంతిరం. ముత్యాల మెహర్ దీపక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి శ్రీకాంత్ కాంద్రగుల నిర్మాత. షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణాంతర కార్యక్రమాలలో బిజీ గా ఉంది. తాజాగా ఈ చిత్రం యొక్క టీజర్ ను విడుదల చేశారు చిత్ర యూనిట్.హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథ చిత్రమిది. భార్య భర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా ఉంటుందో ఆసక్తి రేకెత్తించేలా టీజర్ ఉంది. 82 సెకండ్లు ఉన్నాయ్ టీజర్ వీడియోకు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటిస్తామని తెలియజేశారు దర్శక నిర్మాతలు.నటీనటులు : శ్రీకాంత్ గుర్రం, ప్రియాంక శర్మ, అవినాష్ ఎలందూర్, తదితరులు

## "అతిథి" వెబ్ సిరీస్ లో మాయ క్యారెక్టర్ లో

# ఆకట్టుకుంటా - హీరోయిన్ అవంతిక మిశ్రా



మాయ, వైశాఖం, మీకు మాత్రమే చెప్తా వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్ అవంతిక మిశ్రా. ఆమె కీలక పాత్రలో నటిస్తున్నవెబ్ సిరీస్ "అతిథి". వేణు తొట్టెంపూడి హీరోగా నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ స్పెషల్స్ గా రాబోతోంది. "అతిథి" వెబ్ సిరీస్ ను రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. ప్రముఖ దర్శకుడు ప్రవీణ్ సత్తారు షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ నెల 19 నుంచి "అతిథి" స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో "అతిథి"లో నటించిన ఎక్స్‌పిరియన్స్ తెలిపింది అవంతిక మిశ్రా.- నీలకంఠ గారి మాయ సినిమా ద్వారా నేను తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యాను. ఆ సినిమా తర్వాత నేను బెంగళూరులో పైలట్ కోర్స్ లో జాయిన్ అయ్యాను. వైశాఖం మూవీ తర్వాత తెలుగులో స్టార్స్ నటించిన రెండు మూడు చిత్రాల్లో ఆఫర్స్ వచ్చాయి. అయితే ఆ సినిమాలు లాక్ డౌన్ వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. కొన్ని ఆగిపోయాయి. దాంతో తెలుగులో కొంత గ్యాప్ వచ్చింది. నేను తమిళంలో రెగ్యులర్ గా మూవీస్ చేస్తున్నాను. నేను చేసిన కొన్ని తమిళ మూవీస్ చూసి "అతిథి"లో క్యారెక్టర్ కు కాంటాక్ట్ అయ్యారు. నాకు కెరీర్ లో విభిన్నమైన క్యారెక్టర్స్ ప్రయత్నించాలని ఉంటుంది. నేను తెలుగులోకి మళ్లీ వస్తున్నాను అన్నప్పుడు కొత్తగా కనిపించాలని అనుకున్నాను. అతిథిలో నాకు అలాంటి అవకాశం దొరికింది. ఎందుకంటే తెలుగులోనే నేను పరిచయం అయ్యాను. తెలుగు ప్రేక్షకుల మనసులో ప్లేస్ సంపాదించుకోవాలని నాకెప్పుడూ ఉంటుంది.- నేను ఈ వెబ్ సిరీస్ లో మాయ అనే క్యారెక్టర్ చేశాను. మాయ ఒక అందమైన అమ్మాయిగా కనిపిస్తాను. ఆ తర్వాత దెయ్యంగా కనిపిస్తాను. ఆమె ఒక మిస్టీరియస్ వుమెన్. అయితే మీరు ట్రైలర్ చూసింది కొంత పర్సెంట్ మాత్రమే. నా క్యారెక్టర్ లో చాలా డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. అతిథి వెబ్ సిరీస్ కోసం ప్రవీణ్ సత్తారు గారి ఆఫీస్ కు వెళ్లి కథ విన్నప్పుడు చాలా గ్రిప్పింగ్ అండ్ స్ట్రెంత్ ఉన్న కథ అనిపించింది. ప్రవీణ్ సత్తారు గారు ఈ సిరీస్ ను బాగా డిజైన్ చేశారు. ఇందులో థ్రిల్లర్, ఫాంటసీ, హారర్ జానర్స్ కలిసి ఉంటాయి. ఇవన్నీ కథలో నెక్ట్ ఏం జరుగుతుంది అనే ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తాయి. ప్రేక్షకులు ఊహించలేని మలుపులు ఉంటాయి. తెలుగులో హారర్ కంటెంట్ తక్కువగా వస్తుంటుంది. నాకు ఇది ఛాలెంజింగ్ క్యారెక్టర్ ఎందుకంటే నటిగా రొటీన్ గా ఉండొద్దని అనుకుంటా.- వేణు గారితో కలిసి నటించడం మంచి ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది. ఆయన ఇచ్చిన సలహాలతో నేను మరింత బాగా నటించగలిగాను. నటుడిగా ఆయన హ్యూమర్ ఎంత బాగుంటుందో మీ అందరికీ తెలుసు. ఆయనది మంచి వ్యక్తిత్వం. కోస్టార్స్ తో ఎంతో సపోర్టివ్ గా ఉంటారు.- మాయ క్యారెక్టర్ గా మారిపోయేందుకు నా బాడీ లాంగ్వేజ్ మార్చుకున్నాను. నేను బయట చాలా హైపర్ యాక్టివ్ గా ఉంటాను. మాయ చాలా కామ్ గా ఉంటుంది. ఎమోషన్స్ అన్నీ మనసులో దాచుకుంటుంది. నేను రియల్ లైఫ్ లో ఈ క్యారెక్టర్ కు అపోజిట్ గా ఉంటా. కానీ సెట్ లోకి రాగానే మాయ క్యారెక్టర్ లా ఉండేందుకు ట్రై చేశా.- అతిథి వెబ్ సిరీస్ ను అరుంధతి, చంద్రముఖి లాంటి స్క్రిప్ట్స్ తో కంపేర్ చేయలేం. ఇదొక భిన్నమైన స్క్రిప్ట్. ఇలాంటి కథకు మంచి కాస్టింగ్ కావాలి. అలాంటి కాస్టింగ్ అతిథికి కుదిరింది. నటిగా సినిమాలు, వెబ్ సిరీస్ లు రెండూ చేయాలనుకుంటున్నాను. ఇప్పుడు ఎంటర్ టైన్ మెంట్ ఫార్మేట్స్ మారిపోయాయి. అన్ని రకాల ఆడియెన్స్ కు రీచ్ అవ్వాలనేది నా ప్రయత్నం.- ఇవాళ ఆడియెన్స్ చాలా కొత్తదనం కోరుకుంటున్నారు. అలాంటి కొత్తదనంతో పాటు సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ అతిథిలో ఉంటాయి. డైరెక్టర్ భరత్ వైజీ టాలెంటెడ్ పర్సన్. కామ్ గా సెట్ లో వర్క్ చేస్తుంటాడు. నేను అతన్ని బుద్ధ అని పిలుస్తుంటాను. ఇలాంటి డార్క్ కంటెంట్ ఎలా రాయగలుగుతున్నారు అని చాలాసార్లు అడిగాను. ఈ సినిమాతో భరత్ కు మంచి గుర్తింపు దక్కుతుంది.- ప్రస్తుతం నేను

# పుష్ప-2 విడుదలతో

# అజయ్ సినిమా వాయిదా




అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో వస్తున్న 'పుష్ప 2' విడుదల తేదీని ఆగస్టు 15 గా అధికారికంగా ప్రకటించి, పోస్టర్ కూడా విడుదల చేశారు. అయితే ముందుగా మార్చ్ 22న విడుదల అనుకున్నట్టు సమాచారం. కానీ ఆ సమయానికి సినిమా పూర్తవకపోవచ్చు అని, అందువల్ల హడావిడిగా విడుదల చెయ్యడం ఎందుకని వచ్చే సంవత్సరం ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్టుగా ప్రకటించారు.అయితే అల్లు అర్జున్, సుకుమార్ ఈ తేదీ ప్రకటించగానే బాలీవుడ్ లో అజయ్ దేవగన్ కొంచెం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అజయ్ దేవగన్, రోహిత్ శెట్టి కాంబినేషన్ లో వస్తున్న 'సింగం అగైన్' సినిమా ఆగస్టు 15న విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేసుకున్నారు. అయితే ఇప్పుడు 'పుష్ప 2' అదే తేదీకి ప్రకటించటంతో, అజయ్ దేవగన్ సినిమా ఇప్పుడు ఇంకో కొత్త తేదీకి వాయిదా వేసుకుంటున్నారు.అజయ్ దేవగన్, రోహిత్ శెట్టి సినిమాకి స్పెషల్ గా ఎక్కువ సెలవు రోజులుండే వీకెండ్ అవసరం లేదని, వాళ్ళది ఒక బ్రాండ్ అని, ఎప్పుడైనా విడుదల చేసుకోవచ్చు అని, కానీ 'పుష్ప 2' లాంటి సినిమాకి సెలవు రోజులు అవసరమని, అందుకే వాళ్ళ వ్యాపారం పోకుండా, అజయ్ దేవగన్ తన సినిమా 'సింగం అగైన్' వాయిదా వేసుకోనున్నట్టుగా బాలీవుడ్ మీడియా కథనాలు రాసింది.



# మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్‌లో

# అవినీతి రారాజులు

- దినపత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అవినీతి అధికారులకు కాసుల కనిపిస్తే చాలు అక్రమ నిర్మాణాలు కనపడవా.?
- సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ అవినీతి లీలలకు అంతం లేదా.?




సెక్షన్ ఆఫీసర్ కనుసైగల్లో
అక్రమ షెడ్ నిర్మాణం

**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** కాసుల కనపడితే చాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు కనపడవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అక్రమాల అవినీతికి రా రాజు అని స్థానికులు ఫిర్యాదు చేసిన దినపత్రికల్లో అక్రమ నిర్మాణాలపై కథనాలు ప్రచురించిన అధికారుల స్పందించకపోవడం చూస్తుంటే ఉన్నతాధికారులకు సైతం ఈ అక్రమ నిర్మాణాల్లో భాగస్వామ్యం ఉందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంత్రి కేటీఆర్ అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోమని అధికారులకు తెలియజేసిన మంత్రి మాటలు కూడా లెక్కచేయకుండా మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో మున్సిపల్ అధికారులకు కాసులు కురుస్తున్నాయని కాసులు కనబడితే ఉన్నతాధికారుల మాటలు కూడా చెవిన పట్టవని అక్రమ నిర్మాణాలపై ట్విట్టర్లో ఆన్లైన్లో ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం ఆ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని మెసేజ్ లు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం వారికి నచ్చిన విధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టుకునేటట్టు అనుమతులు లేకుండా వారి కనుసైగల్లో నిర్మాణాలు చేపడుతున్న ఫిర్యాదులు చేసిన అటువైపు కూడా చూడాలని కాసులకు కక్కుర్తి పడే మున్సిపల్ అధికారులు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉన్నతాధికారులు మంత్రులు వీరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ షెడ్ నిర్మిస్తున్న ఇప్పటివరకు నిర్మాణ పనులను ఆపకుండా సెక్షన్ ఆఫీసర్ లంచలే పరమావధిగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేరడమేట్ డివిజన్ పరిధిలో అక్రమ షెడ్ నిర్మాణం చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల బలంతో ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్న అధికారులకు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అక్రమ నిర్మాణదారులకే అధికారులు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా ఉండడం చూస్తుంటే కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని మంత్రి కేటీఆర్ మాటలకు గాని మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాటలకు గాని అధికారుల మాటలకు విలువ ఇవ్వడం లేదంటే డబ్బు ఎంతటి వారినైనా లొంగదీసుకుంటుంది అంటే కారణం ఇదేనేమో.? టౌన్ ప్లానింగ్ లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన అధికారులు స్పందించడం లేదంటే లంచాలకు మరిగి ఫిర్యాదులను పక్కన పెడుతున్నారని ఉన్నత అధికారుల అండదండలు ఉంటే అక్రమ నిర్మాణదారులకు పండగే అన్నమాట. నార్త్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ రవి కిరణ్ అందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.



# కర్రీ పాయింట్ లలో

# బొద్దింక కలకలం

- అశుభ్రానికి నిలయంగా కర్రీ పాయింట్లు, హోటల్లు, టిఫిన్ సెంటర్లు
- పత్తలేని ఫుడ్ ఇన్స్పెక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, శానిటైజషన్ సూపర్వైజర్లు
- నెల నెల మామూలే కే పరిమితమైన ఫుడ్ ఇన్స్పెక్టర్లు, జిహెచ్ఎంసి అధికారులు
- అపరిశుభ్రంగా ఆహార పదార్థాల తయారీ పట్టించుకునే వారేరి.?
- అనుమతి లేని ఎన్నో హోటళ్లు, కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు
- జిహెచ్ఎంసి పాలన పూర్తిగా హస్తవ్యస్తం, పేరుకే అధికారులు





కాప్రా( ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి పాలన పూర్తిగా పడకేసింది ఒకపక్క విధుల పట్ల అధికారుల పూర్తి నిర్లక్ష్యం అయితే మరోపక్క అవినీతి అక్రమాలు ఇలా అధికారులు ప్రభుత్వం నియమనిబంధనలను పాటించి సక్రమంగా డ్యూటీ చేయకుండా కేవలం నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం అవినీతి అక్రమాలే లక్ష్యంగా డ్యూటీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత అధికారులు కిందిస్థాయి అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడంతో జిహెచ్ఎంసి లో ప్రతి విభాగంలో అవినీతి రాజమేలుతుంది ఉన్నతాధికారులు ఏసీ గదులకు ఏసీ కార్లకు పరిమితమై ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.కాప్రా రాధిక చౌరస్తా సమీపంలోని మోహన్ కృష్ణ బిర్యానీ, కర్రీ పాయింట్ లోని సాంబర్ లో బొద్దింక ప్రత్యక్షమైంది. దింతో బోద్దింక ఉన్న సాంబార్ తీసుకున్న వినియోగదారుడు అస్వస్థతకు గురైయ్యారు. రాధిక చౌరస్తా నుంచి కాప్రా వెళ్లే దారిలో ఉన్న మోహన్ కృష్ణ బిర్యాని , కర్రీస్ పాయింట్ లో మంగళవారం గాంధీనగర్ ప్రాంతానికి చెందిన మహేష్ అనే వ్యక్తి కర్రీపాయింట్ లో సాంబార్ తీసుకుని భోజనం చేసి అస్వస్థతకు గురైయ్యాడు. దీంతో అనుమానం వచ్చి సాంబార్ ను పరిశీలించడంగా అందులో బొంద్దిక దర్శణమిచ్చింది. సాంబార్ తో భోజనం చేయడంలోనే మహేష్ అస్వస్థతకు గురైనట్లు వినియోగదారుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని హొటళ్లు, మెస్ లు తిను బండారాలపై అధికారుల పర్యవేక్షణ లోపంతోనే తరచూ ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అధికారులు నెల నెల మామూలు తీసుకొని వీటిని వదిలివేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కర్రీ పాయింట్ లో టిఫిన్ సెంటర్లు హొటళ్ల నిర్వాహకులు ఆహార పదార్థాలను కలుషీతం చేస్తూ , అపరిశుభ్రమైన ఆహార పదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమారుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు జిహెచ్ఎంసి మెడికల్ అధికారులు వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవలాని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### సమస్యలు పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్, మెడికల్ ఆఫీసర్..

కాప్రా సర్కిల్ పరిధిలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు మెడికల్ ఆఫీసర్ శానిటైజర్ సూపర్వైజర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్కిల్ పరిధిలో చాలా హొటల్లకు, కర్రీ పాయింట్లకు, టిఫిన్ సెంటర్లకు అనుమతులు లేవని అశుభ్ర వాతావరణంలో నాసిరగం ఆహార పదార్థాలతో బోరు నీటితో తయారుచేసి ఇష్టారాజ్యంగా ధరలు పెట్టి అమ్ముతున్నారని అధికారులు పట్టించుకోకుండా శానిటైజర్ సూపర్వైజర్ తో ఎస్ఎఫ్ఐ లతో నెల నెల మామూళ్లు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క సర్కిల్ పరిధిలో ఫుడ్ ఇన్స్పెక్టర్లకు, మెడికల్ ఆఫీసర్లక ఈ అక్రమ వసూళ్లు దాదాపు 3లక్షలకు పైనే ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి అందుకోసమే వీటిపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆహారం విషముగా మారిందని డబ్బులు పెట్టి మరి వినియోగదారుడు అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడం జరుగుతుందని ఇందుకు జిహెచ్ఎంసి అధికారుల పాలన నిర్లక్ష్యంగా మారిందన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేక ప్రజా ఆరోగ్యమని గాలికి వదిలేస్తారో వేచి చూడాలి.

డీల్ మాట్లాడుతూ

# రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు

- వైసీపీ ప్రభుత్వం అప్రకటిత యుద్ధం చేస్తోంది
- మనం కాపాడిన ధర్మమే మనల్ని కాపాడుతుందన్న లోకేశ్
- అంతిమంగా సత్యం గెలుస్తుందని వ్యాఖ్య
- చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ చేపట్టిన దీక్షలపె జగన్ సర్కార్ విరుచుకుపడుతోందని ఆరోపణ



అమరావతి (ప్రశ్నన్యూస్:)మనం కాపాడిన ధర్మమే మనల్ని కాపాడుతుందని, అంతిమంగా సత్యం గెలుస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సత్యాన్ని చంపేసి, ధర్మాన్ని చెరబట్టామని వైసీపీ కాలకేయులు సంబరాలు చేసుకుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన సామూహిక నిరాహార దీక్షలపై సైకో జగన్ సర్కార్ విరుచుకుపడిందని మండిపడ్డారు.శ్రీకాళహస్తిలో శాంతియుతంగా దీక్ష చేపట్టిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. అలాగే కుప్పం తదితర ప్రాంతాల్లోను టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు సంఘీభావం ప్రకటిస్తున్న వారిపై ఈ ప్రభుత్వం అప్రకటిత యుద్ధం చేస్తోందని ఆరోపించారు. ఈ కేసు నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. టీడీపీ శ్రేణులు ఆవేశానికి లోను కావొద్దని, టీడీపీ మీ వెన్నంటే ఉందన్నారు.


# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రండి

- సీఎం జగన్ కు టీటీడీ ఆహ్వానం
- అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండుసార్లు బ్రహ్మోత్సవాలు
- సెప్టెంబరు 18 నుంచి సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- సీఎం జగన్ ను కలిసిన భూమన, ధర్మారెడ్డి తదితరులు



అమరావతి (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి జగన్ ను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, టీటీడీ ఛైర్మన్ భూమన కరణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి ఆహ్వానించారు. జగన్ కు ఆహ్వాన పత్రికతో పాటు వెంకటేశ్వరస్వామి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ను వేద పండితులు ఆశీర్వదించారు. తిరుమలలో సెప్టెంబర్ 18 నుంచి 26 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని ఆగమోక్తంగా టీటీడీ పూర్త చేసింది. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సంవత్సరానికి నాలుగుసార్లు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి రోజు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు.మరోవైపు తిరుమలకు కాలినడక వెళ్లే మార్గంలో నిబంధనలు కొనసాగుతోన్నాయి. నడక మార్గంలో వన్యమృగాల సంచారం తగ్గేవరకు ఆంక్షాలు కొనసాగుతాయని సీసీఎఫ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. అలిపిరి నడక మార్గంలో నిఘా కొనసాతుందని చెప్పారు. నడక మార్గంలో ఎలుగుబంట్లు, చిరుత పులులు ఉన్నట్లు ట్రాప్ కెమెరా ద్వారా గుర్తించినట్లు వివరించారు. ఇంకా ఐదు చిరుతలు నడక మార్గంలో తిరుగుతున్నాయని.. వాటిని బంధించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పిటికే ఐదు చిరుతలను బంధించినట్లు వివరించారు. నడక మార్గంలో ఇరువైపుల అటవీ ప్రాంతాన్ని చదును చేసినట్లు తెలిపారు. మంగళవారం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు 31 కంపార్ట్ మెంట్లలో వేచి ఉన్నారు. స్వామివారి సర్వదర్శనానికి 17 గంటల సమయం పడుతోంది. 66,199 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.

# భయపెడుతున్ననిఫా వైరస్



**కేరళ (ప్రశ్న న్యూస్):** ప్రమాదకరమైన నిఫా వైరస్ దేశంలో మరోసారి కలకలం రేపుతోంది. కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో జ్వరం కారణంగా రెండు అసహజ మరణాలు సంభవించాయి. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ మరణాలకు నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ కారణమని ఆరోగ్య శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఇద్దరూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురు చిన్నారులతో సహా మొత్తం నలుగురు రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. చనిపోయిన వారిలో ఒకరి బంధువు 22 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎఅజ)లో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 4, 9 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు పిల్లలు, 10 నెలల శిశువు కూడా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన ఇద్దరి నమూనాలను పూణేలోని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఆ ఫలితాలు మంగళవారం సాయంత్రానికి వస్తాయని పేర్కొన్నారు. మరోవైపు నిఫా వైరస్ అనుమానంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ శాఖ మంత్రి వీణా జార్జ్ సోమవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. కాగా దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4 నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో